



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com




హైదరాబాద్ | బుధవారం 28-4-2021 | RNI No.52865/93-Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 224 | పేజిలు:4 | వెల: రూ.1/-


## అమెరికా అధ్యక్షుడితో మాట్లాడిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:: కరోనా సెకండ్ వేవ్‌తో సతమతమవుతున్న ఇండియాకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఇండియాలో కొవిషీల్డ్ వ్యాక్సిన్ తయారీకి అవసరమైన ముడి పదార్థాలను సరఫరా చేస్తామని అమెరికా ప్రకటించిన మరుసటి రోజే ఈ ఇద్దరు దేశాధినేతలు చర్చలు జరపడం గమనార్హం. ఈ ఫోన్ చర్చల సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు తాను కృతజ్ఞతలు తెలిపినట్లు మోదీ ట్వీట్ చేశారు.

ప్రెసిడెంట్ ఆఫ్ ద యునైటెడ్ స్టేట్స్ జో బైడెన్‌తో సంభాషణ ఫలవంతంగా సాగింది. రెండు దేశాల్లో కరోనా పరిస్థితులపై చర్చించాము. ఈ సందర్భంగా ఇండియాకు అమెరికా అందించిన సాయానికి అధ్యక్షుడు బైడెన్‌కు కృతజ్ఞతలు తెలిపాను అని మోదీ ట్వీట్ చేశారు.

కరోనా కట్టడిలో కీలకమైన ఔషధాలతోపాటు వెంటిలేటర్లు, కొవిషీల్డ్ తయారీకి కావాల్సిన ముడి పదార్థాలను అందించనున్నట్లు ప్రధాన మంత్రి కార్యాలయం వెల్లడించింది. కరోనా సెకండ్ వేవ్‌ను కట్టడి చేయడానికి వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు మందులు, ఇతర పరికరాల సరఫరాపై ఇరు దేశాధినేతలు చర్చించినట్లు పీఎంవో ఒక ప్రకటనలో తెలిపింది.

అటు వైట్‌హౌజ్ కూడా ఇద్దరి ఫోన్ సంభాషణ తర్వాత ప్రకటన విడుదల చేసింది. ఇండియాకు అన్ని విధాలుగా అండగా ఉంటామని బైడెన్ మాట ఇచ్చారని, అందులో భాగంగానే ఆక్సిజన్ సంబంధిత పరికరాలు, వ్యాక్సిన్ పదార్థాలు, ఇతర ఔషధాలను అత్యవసరంగా ఇండియాకు పంపిస్తున్నట్లు వైట్‌హౌజ్ ఆ ప్రకటనలో వెల్లడించింది. అయితే అమెరికాలో అవసరానికి మించి ఉన్న 3 కోట్ల ఆస్ట్రాజెనెకా (కొవిషీల్డ్) వ్యాక్సిన్ డోసుల గురించి మాత్రం ఏమీ చెప్పలేదు.

## లాక్‌డౌన్ ఎఫెక్ట్: బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లలో కిక్కిరిసిన జనం..!

బెంగళూరు, ఏప్రిల్ 27:: కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండటంతో కర్ణాటక ప్రభుత్వం ఈ రాత్రి 9 గంటల నుంచి రెండు వారాలపాటు సంపూర్ణ కర్ఫ్యూ విధించనున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో జనం కర్ఫ్యూ సమయం లోపలే స్వస్థలాలకు చేరుకోవాలన్న భయంతో రైల్వే స్టేషన్‌లు, బస్ స్టాండ్లకు పరుగులు పెడుతున్నారు. దాంతో ఆ రాష్ట్రంలోని బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి.

ఈ దృశ్యాలు గత ఏడాది లాక్‌డౌన్ సందర్భంగా స్వగ్రామాలకు చేరడం కోసం ప్రజలు పడిన నరక యాతనను గుర్తు చేస్తున్నాయి. మరోవైపు కూరగాయల మార్కెట్‌లు, నిత్యావసర సరుకుల దుకాణాలు కూడా జనంతో కిక్కిరిసిపోయాయి. రెండు వారాల కంప్లీట్ కర్ఫ్యూలో ప్రజారవాణాకు ఎలాంటి అవకాశం ఉండదని, అయితే ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు నిత్యావసరాల కొనుగోలు కోసం కర్ఫ్యూ వేళల్లో సడలింపు ఉంటుందని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది.

## ఎమ్మెస్సార్ మృతికి మంత్రులు ఈటల, గంగుల సంతాపం



కరీంనగర్. ఏప్రిల్ 27:(నేటినిజం ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మెన్నేని సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఇటీవల కరోనా బారినపడిన ఆయన నిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. 1934 జనవరి 14న జన్మించిన ఆయన కాంగ్రెస్‌లో సుదీర్ఘకాలం పనిచేశారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిరకు చెందిన ఎమ్ఎస్ఆర్ కరీంనగర్ నుండి 1971 నుండి 1984 వరకు మూడుసార్లు ఎంపీగా గెలుపొందారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జమ్ము కశ్మీర్, కేరళ, కర్నాటక రాష్ట్రాల ఇన్‌చార్జిగా కూడా వ్యవహరించారు. ఇందిరాగాంధీ సన్నిహితుడిగా ఉన్న ఆయన 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొని పోలీసుల లాఠీ దెబ్బలు తిన్నారు. 1990 నుండి 1994 వరకు, 2007 నుండి 2014 వరకు రెండు సార్లు ఆర్టీసీ చైర్మన్‌గా పనిచేశారు. 2004 ఎన్నికల్లో కరీంనగర్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1994లో పీసీసీ అధ్యక్షునిగా కూడా పని చేశారు.

కాగా, రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన పీసీసీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,మేనేని సత్యనారాయణ రావు (ఎం ఎస్ ఆర్) మృతి పట్ల రాష్ట్ర మంత్రులు ఈటల రాజేందర్, గంగుల కమలాకర్ సంతాపం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా వాసిగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మానవతావాది, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించారు ఎమ్మెస్సార్, ఎంపీగా, ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, ఆర్టీసీ చైర్మన్ గా ముక్కుసూటి మనిషిగా సమస్యల పరిష్కారానికి ఎమ్మెస్సార్ చేసిన సేవల్ని స్మరించుకున్నారు మంత్రి గంగుల కమలాకర్, ఆయన ఆత్మకు సద్గతులు ప్రాప్తించాలని, ఈ విషాద సమయంలో దివంగత ఎమ్మెస్సార్ కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## తెలంగాణకు సరిపడా టీకాలు ఇస్తాం : భారత్ బయోటెక్



హైదరాబాద్ ఏప్రిల్ 27: తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రజలకు సరిపడా కొవిడ్ టీకాలు ఇస్తామని భారత్ బయోటెక్ సీఎండీ కృష్ణ ఎల్ల స్పష్టం చేశారు. తాత్కాలిక సచివాలయం బీఆర్కే భవన్‌లో భారత్ బయోటెక్ సీఎండీ కృష్ణ ఎల్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కొవాగ్జిన్ టీకాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు భారత్ బయోటెక్ ఎండీతో సమావేశమయ్యాను అని తెలిపారు. అందరికీ ఉచితంగా టీకా ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. ఈ క్రమంలో వీలైనన్నీ ఎక్కువ డోసులు రాష్ట్రానికి ఇవ్వాలని కృష్ణ ఎల్లకు సీఎస్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు భారత్ బయోటెక్ ఎండీ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రానికి ఎక్కువ టీకాలు ఇస్తామని కృష్ణ ఎల్ల స్పష్టం చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ కరోనా టీకా ఉచితంగా ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రజల ప్రాణాల కంటే డబ్బు ముఖ్యం కాదు అని తేల్చిచెప్పారు. వ్యాక్సినేషన్ కోసం దాదాపు రూ. 2,500 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. వ్యాక్సినేషన్ కోసం ఇప్పటికే అధికారులను ఆదేశించామని సీఎం తెలిపారు. ఇప్పటికే భారత్ బయోటెక్ వాక్సినేషన్ తయారీ చేస్తున్నదని, రెడ్డీ ల్యాబ్స్ తో సహా మరికొన్ని సంస్థలు వాక్సినేషన్ తయారీకి ముందుకు వచ్చాయని, కాబట్టి వాక్సినేషన్ విషయంలో ఎలాంటి ఇబ్బంది వుండబోదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## ఇంత జరుగుతుంటే.. ప్రేక్షకుల్లాగా చూస్తూ కూర్చోలేం: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:: కరోనా సెకండ్ వేవ్ సమయంలో దేశంలో ఆక్సిజన్ కొరత, మందులు, వ్యాక్సిన్ల అంశాన్ని సుమోటాగా స్వీకరించి విచారణ చేపడుతున్న సుప్రీంకోర్టు మంగళవారం కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు డీల్ చేయాల్సిన కొన్ని జాతీయ సమస్యలు ఉన్నాయి. ఇలాంటి సంక్షోభం సమయంలో కోర్టు ఓ మౌన ప్రేక్షకుడిలా కూర్చోలేదు అని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ విషయంలో తాము హైకోర్టుల విచారణలకు అడ్డుపడటం లేదని, వాటికి సహాయక పాత్రను తాము పోషిస్తామని జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ ఎల్ఎన్ రావ్, జస్టిస్ రవీంద్ర భట్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.రాష్ట్రాల మధ్య సమన్వయం కోసం తాము ప్రయతిన్స్తామని సుప్రీం తెలిపింది. గత వారం ఈ కేసును సుమోటాగా స్వీకరించిన సుప్రీంకోర్టు.. కొవిడ్‌పై జాతీయ ప్రణాళికను సమర్పించాల్సిందిగా కేంద్రాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేంద్రం తమ ప్రణాళికను కోర్టుకు సమర్పించింది. దానిని పరిశీలించిన తర్వాత శుక్రవారం మరోసారి దీనిపై విచారణ జరపనుంది.

మంగళవారం విచారణ సందర్భంగా రెండు అంశాలపై కేంద్రం నుంచి సుప్రీం ధర్మాసనం స్పష్టత కోరింది. కొవిడ్ సంక్షోభ నివారణలో భాగంగా ఆర్మీ వంటి కేంద్ర వనరులను వినియోగించడం, వ్యాక్సిన్ల ధరలపై స్పష్టత ఇవ్వాలని ధర్మాసనం కేంద్రాన్ని అడిగింది. కేంద్రానికి, రాష్ట్రాలకు వేర్వేరు ధరలకు వ్యాక్సిన్లు ఇవ్వడమేంటని ఈ సందర్భంగా నిలదీసింది. నేషనల్ ఎమర్జెన్సీ సమయంలో దీనిపై కేంద్రానికే పూర్తి నియంత్రణ ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## టీఆర్ఎస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యం : మంత్రి సత్యవతి



వరంగల్, ఏప్రిల్ 27: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా నేడు వరంగల్, 2వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కల్పనా బానోత్‌కు మద్దతుగా రాష్ట్ర గిరిజన, స్త్రీ ? శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, స్థానిక టీఆర్ఎస్ పార్టీ నేతలు కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. 2వ డివిజన్ అభ్యర్థి కల్పనా బానోత్‌ను నిండు మనసుతో ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నానని తెలిపారు. ఎన్నికలు రాగానే ఓట్లకోసం అన్ని పార్టీల వాళ్ళు వస్తారు. కానీ ఎవరికీ ఓటు వేస్తే మన జీవితాలు బాగుపడతాయనేది ఆలోచించాలి. ఓటేసే ముందు ఆలోచించాలి అని ఆమె సూచించారు. పేదల సంక్షేమం టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ వరంగల్ నగరమంటే సీఎం కేసీఆర్‌కు అత్యంత ప్రేమ ఉండడం వల్లే ఈ నగర అభివృద్ధికి నేరుగా బడ్జెట్‌లో ఏటా రూ. 300 కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేస్తున్నారు అని స్పష్టం చేశారు. రూ. 1600 కోట్లతో మిషన్ భగీరథ ప్రారంభించి ఇంటింటికి నీళ్ళు ఇస్తున్నారు అని తెలిపారు.

ఇక్కడున్న వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే బాధ్యత మాది. మీ సొంతం ఇంటి స్థలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టుకోవాలనుకునే వారికి త్వరలోనే డబ్బులు ఇస్తామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం టీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తేల్చిచెప్పారు. మనకు వరదలు వచ్చినపుడు, కరోనా వచ్చినపుడు ప్రజలను పట్టించుకోని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి అని మంత్రి సత్యవతి రాథోడ్ సూచించారు.

## కరోనా ఎఫెక్ట్.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆంక్షలు

హైదరాబాద్ ఏప్రిల్ 27: కరోనా ఉగ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో ఆ ప్రభావం కార్యాలయాలపై పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సందర్శకుల రాకపోకలపై ఆంక్షలు విధిస్తున్నారు. ఇప్పటికే సచివాలయంలో పాస్‌లను రద్దు చేసి, సందర్శకుల రాకపోకలపై ఆంక్షలు పెట్టారు. తాజాగా కీలకమైన కమిషనరేట్/డైరెక్టరేట్‌లలోనూ ఆంక్షలు విధించారు. సందర్శకులు అత్యధికంగా వచ్చేది కమిషనరేట్, డైరెక్టరేట్‌లకే. కాగా, ఇటీవలే నారాయణపేట జిల్లా కలెక్టర్ వ్యక్తిగత కార్యదర్శి కరోనాతో మృత్యువాతపడ్డారు. సందర్శకుల వల్లే ఆయన కరోనా కాటుకు గురయ్యారని అధికారులు భావిస్తున్నారు. దీంతో సందర్శకుల రాకపోకలపై ఆంక్షలు విధించి విజ్ఞప్తుల స్వీకరణకు ఆన్‌లైన్ విధానాన్ని ఎంచుకుంటున్నారు. కలెక్టరేట్లలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిని రద్దు చేశారు.

### చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



కం॥ మగవారితో సమమ్మని
మగువలు గౌరవము బొందె మహిలో కేరళన్
తగు కృషి నొనరించిన - కు
ట్టి - నే ... శ్రీదేవి నా !!

-రాధశ్రీ

(ఏప్రిల్ 28 కేరళలో మహిళా హక్కులకై పోరాడుతున్న డీ. శ్రీదేవి పుట్టిన రోజు..

సెల్: 9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



హైదరాబాద్ ఏప్రిల్ 27:తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ పార్టీ 20వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ సెక్రటరీ జనరల్ కే కేశవ రావు, ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి కలిసి టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

తెలంగాణ తల్లి విగ్రహం, ఆచార్య జయశంకర్ విగ్రహానికి కేకే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతరం కే కేశవరావు మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అకుంఠిత కార్యదీక్షతో గాంధేయ మార్గంలో తెలంగాణ ఉద్యమాన్ని నడిపారు అని పేర్కొన్నారు. కేసీఆర్ పట్టువీడని ఉక్కు సంకల్పం, కార్యదీక్ష, మొక్కవోని ధైర్యంతోనే తెలంగాణ సాధ్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో కార్య సాధన పూర్తి కాలేదన్నారు. బంగారు తెలంగాణగా మార్చేందుకు సీఎం కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు.

## హైదరాబాద్ పౌరుల కోసం కొవిడ్ టెలి మెడిసిన్ కన్సల్టేషన్ కాల్ సెంటర్

హైదరాబాద్, ఏప్రిల్ 27: : నగర పౌరుల కోసం సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్(ఎస్‌సీఎస్‌సీ) కొవిడ్ టెలి మెడిసిన్ కన్సల్టేషన్ కాల్ సెంటర్‌ను ప్రారంభించింది

. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. హైదరాబాద్, తెలంగాణలో మెడికల్ డ హెల్త్ కేర్ వ్యవస్థ చాలా ఒత్తిడికి గురౌతుందన్నారు. డాక్టర్ రాజీవ్ మీనన్ నేతృత్వంలో ఈ అంతరాన్ని తగ్గించేందుకు సైబరాబాద్ పోలీస్, ఎస్‌సీఎస్‌సీ ఈ కాల్ సెంటర్‌ను ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కాల్ సెంటర్‌తో కొవిడ్ సంబంధిత సందేహాలను తీర్చడంతో పాటు తక్షణ ప్రాథమిక అవసరాలను పరిష్కరించగలుగుతామన్నారు. తద్వారా వారి భయాందోళనను తగ్గించగలుతామన్నారు.ఎస్‌సీఎస్‌సీ సెక్రటరీ జనరల్ కృష్ణ యోదులా మాట్లాడుతూ.. ఎవరైనా కరోనా లక్షణాలు ఉండి గానీ లేకుండా గానీ కొవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయితే అటువంటి వారు తమ టెలీ మెడిసిన్ కన్సల్టేషన్ కాల్ సెంటర్ +91804 5811138 కు కాల్ చేయాల్సిందిగా సూచించారు. అటువంటి వ్యక్తులకు కొవిడ్ లక్షణాలపై ఉచిత సలహాలు అందివ్వడంతో పాటు చికిత్స, పర్యవేక్షణ, ఆస్పత్రుల్లో ప్రవేశం, వ్యాక్సినేషన్, జాగ్రత్తల్లో మార్గదర్శకత్వం చేయనున్నట్లు తెలిపారు.

## అసోంలో నైట్ కర్ఫ్యూ.. మే 1 వరకు అమలులో

గువాహటి, ఏప్రిల్ 27:: కరోనా పాజిటవ్ కేసుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండటంతో దేశంలో నైట్ కర్ఫ్యూలు, కంప్లీట్ కర్ఫ్యూలు, లాక్‌డౌన్‌లు విధించే రాష్ట్రాల సంఖ్య పెరిగిపోతున్నది. తాజాగా ఈశాన్య రాష్ట్రం అసోం కూడా ఆ జాబితాలో చేరింది. అసోంలో మే 1వరకు నైట్ కర్ఫ్యూ కొనసాగుతుందని, ఈ కర్ఫ్యూ తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, అత్యవసర సేవలకు సంబంధించిన వైద్యులు, వైద్య సిబ్బంది, ఫార్మా సిబ్బందికి కర్ఫ్యూ నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు కర్ణాటక ప్రభుత్వం తెలిపింది. అదేవిధంగా జ్యుడీషియల్ సేవలకు సంబంధించిన సిబ్బందికి, మీడియా సిబ్బందికి కూడా కర్ఫ్యూ నుంచి మినహాయింపును ఇచ్చింది. అయతే వారంతా విధిగా తమ సంస్థలు మంజూరు చేసిన గుర్తింపు కార్డును చూపాల్సి ఉంటుందని పేర్కొన్నది.

## దేశంలో 60 శాతం వరిసాగు తెలంగాణలోనే..



వికారాబాద్, ఏప్రిల్ 27:: గతంలో 24 లక్షల ఎకరాల్లో పంట పడితే, నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో కోటి 30 లక్షల ఎకరాల్లో పంట పండిందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జిల్లాలోని పరిగి మండలం సుల్తాన్ పూర్, రాఘవపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మహేష్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..దేశంలోనే 60 శాతం తెలంగాణలో వరి సాగు జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3,028 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో గత సంవత్సరం 29,584 ఎకరాల్లో వరి సాగు జరుగగా..ఈ సంవత్సరం 69,667 ఎకరాల్లో వరి సాగు చేశారని వివరాలను వెల్లడిం చారు.మొత్తం జిల్లాలో 191 ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేశామ ని పేర్కొన్నారు. తూకాల వద్ద పకడ్బం దీగా వ్యవహరించి రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చూడాలన్నారు.

సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, రైతుబంధు సమితి అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు ప్రతిరోజూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకోవాలని సూచించారు.

కొనుగోలు పూర్తయ్యాక మళ్లీ తరుగు తీయవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కరోనా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

# పంజాబ్ రైతుల ఖాతాల్లోకి ఇప్పటికే 8,180 కోట్ల రూపాయల జమ

హైదరాబాద్ ఏప్రిల్ 27: గోధుమ పంట అమ్మకాలకు ద్వారా వస్తున్న ఆదాయం పంజాబ్ రైతులు బ్యాంకు ఖాతాల్లో తొలిసారిగా జమ అవుతోంది. ఇప్పటికే 8,180 కోట్ల రూపాయలు నేరుగా పంజాబ్ రైతుల ఖాతాలోకి బదిలీ అయ్యాయి. ప్రస్తుత రబీ మార్కెటింగ్ సీజన్ లో అమలులో వున్న ధరల మద్దతు పథకం కింద కేంద్ర ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర చెల్లిస్తూ వారి నుంచి పంటలను సేకరిస్తోంది.

గోధుమల సేకరణ పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, చండీఘర్ , మధ్యప్రదేశ్, రాజస్థాన్ మరియు ఇతర రాష్ట్రాలు మరియు యుటిలలో వేగంగా సాగుతోంది. 2021 ఏప్రిల్ 25 వరకు 222.34 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలను కొనుగోలు చేసింది. గత ఏడాది ఇదే కాలానికి 77,57 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమల సేకరణ జరిగింది.

కొనుగోలు చేసిన మొత్తం 222.34 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలలో పంజాబ్ నుంచి 84.15 లక్షల మెట్రిక్ టన్నులను ( 37.8%), హర్యానాలో 71.76 లక్షల మెట్రిక్ టన్నులను(32.27%), మధ్యప్రదేశ్ లో 51.57 లక్షల మెట్రిక్ టన్నులను(23.2%) . 2021 ఏప్రిల్ 25 నాటికి కొనుగోలు చేశారు.

ప్రస్తుత రబీ పంటకాలంలో కనీస మద్దతు ధర చెల్లింపు ద్వారా సాగుతున్న కార్యక్రమాల వల్ల 21.17 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలిగిస్తూ వారి నుంచి 43,912 కోట్ల రూపాయల విలువ చేసే గోధుమలను సేకరించారు.

2021 ఏప్రిల్ 25 నాటికి పంజాబ్‌లో సుమారు 8,180 కోట్ల రూపాయలు , హర్యానాలో సుమారు 4,668 కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ అయ్యాయి.

ఈ ఏడాది హర్యానా మరియు పంజాబ్ ప్రభుత్వ సేకరణ నూతన చరిత్ర ప్రారంభం అయ్యింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రెండు రాష్ట్రాలు కనీస మద్దతు ధర చెల్లింపులను పరోక్ష చెల్లింపు పద్ధతిలో కాకుండా అన్ని సేకరణ ఏజెన్సీల ద్వారా రైతుల బ్యాంక్ ఖాతాకు ఆన్‌లైన్ ప్రయోజనాలను నేరుగా బదిలీ చేయడం ప్రారంభించాయి. దీనిపట్ల రైతుల కర్షం వ్యక్తం చేస్తున్నారు. తాము కష్టపడి పండించిన పంటలపై ఆదాయాన్ని ఎటువంటి కోతలు, జాప్యం లేకుండా నేరుగా పొందుతున్నామని పంజాబ్ / హర్యానా రైతులు అంటున్నారు.ఈ విధానం వల్ల "వన్ నేషన్, వన్ ఎంఎస్పి, వన్ డిబిటి'' పథకం పూర్తి స్థాయిలో అమలు కావడం ప్రారంభించింది.

# మంగళవారం ఉదయానికి 450 మె.ట. వైద్య ఆక్సిజన్ రవాణా చేయనున్న ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్‌లు

హైదరాబాద్ ఏప్రిల్ 27:కొన్ని రోజుల క్రితం, ఆక్సిజన్ కోసం ముంబయి ప్రాంతం నుంచి విశాఖకు ఖాళీ ట్యాంకర్లతో మొదటి రైలు వెళ్లిన నాటి నుంచి ఇప్పటివరకు, భారతీయ రైల్వేలు 302 మె.ట.కు పైగా ఆక్సిజన్‌ను దేశంలోని వివిధ రాష్ట్రాలకు భద్రంగా చేర్చాయి. మరో 154 టన్నుల ద్రవరూప వైద్య ఆక్సిజన్ రవాణాలో ఉంది. ఆక్సిజన్ డిమాండ్ ఉన్న రాష్ట్రాలకు ప్రాణవాయువు చేరవేతను సవాలుగా తీసుకుని రైల్వేలు పని చేస్తున్నాయి.

నాలుగు నిండు ట్యాంకర్లను తీసుకెళ్తున్న ఒక ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ మంగళవారం ఉదయానికి రాయ్‌గఢ్ నుంచి దిల్లీకి చేరుకోనుంది.

మహారాష్ట్ర ప్రజల అవసరాల కోసం, 44 మె.ట. ఆక్సిజన్‌ను (3 ట్యాంకర్లు) ఒక రైలు గుజరాత్‌లోని హాపా నుంచి ముంబయి సమీపంలోని కలంబోలికి చేర్చింది.

మరో రైలు 90 మె.ట. ఆక్సిజన్‌ను (5 ట్యాంకర్లు) బొకారో నుంచి లఖ్‌నవూకు చేర్చే దారిలో ఉంది. మంగళవారం ఉదయానికి ఇది లఖ్‌నవూ చేరుకుంటుందని అంచనా.

మరిన్ని ఆక్సిజన్ ట్యాంకర్లను తీసుకొచ్చేందుకు మరో రైలు ఖాళీ ర్యాకులతో లఖ్‌నవూ నుంచి బొకారోకు వెళ్లింది.

రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తున్న విజ్ఞప్తులన్నింటికీ రైల్వే శాఖ స్పందింస్తోంది. అదనపు ఆక్సిజన్ రైళ్ల అవసరాలపై ఆయా ప్రభుత్వ యంత్రాంగాలతో నిరంతరం చర్చలు జరుపుతోంది.

# ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్న టిఆర్ ఎస్ పార్టీకే ఓటేయండి - మంత్రి సత్యవతి..



వరంగల్, ఏప్రిల్ 27: ఎన్నికలు రాగానే ఓట్లకోసం అన్ని పార్టీల వాళ్ళు వస్తారని,. కానీ ఎవరికీ ఓటు వేస్తే మన జీవితాలు బాగుపడతాయనేది ఓటేసే ముందు ఆలోచించాలి అని రాష్ట్ర గిరిజన, స్త్రీ ? శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ఓటర్లను కోరారు.. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కల్పనా బానోత్‌కు మద్దతుగా మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, స్థానిక టీఆర్ఎస్ పార్టీ నేతలు కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. 2వ డివిజన్ అభ్యర్థి కల్పనా బానోత్‌ను నిండు మనసుతో ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేదల సంక్షేమం టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ వరంగల్ నగరమంటే సీఎం కేసీఆర్‌కు అత్యంత ప్రేమ ఉండడం వల్లే ఈ నగర అభివృద్ధికి నేరుగా బడ్జెట్‌లో ఏటా రూ. 300 కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేస్తున్నారు అని స్పష్టం చేశారు. రూ. 1600 కోట్లతో మిషన్ భగీరథ ప్రారంభించి ఇంటింటికి నీళ్ళు ఇస్తున్నారు అని తెలిపారు. మనకు వరదలు వచ్చినపుడు, కరోనా వచ్చినపుడు ప్రజలను పట్టించుకోని బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి అని మంత్రి సత్యవతి రాథోడ్ సూచించారు.

# అచ్చంపేట అభివృద్ధి టీఆర్ఎస్‌తోనే సాధ్యం

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27:: అచ్చంపేట అభివృద్ధి టీఆర్ఎస్‌తోనే సాధ్యమని టీఆర్ఎస్ ఎన్నారై వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం అన్నారు. అచ్చంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించడానికి వచ్చిన ఎన్నారై బృందం సభ్యులు సత్య చిలుముల, మల్లేష్ పప్పులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజును కలిశారు.

ఎమ్మెల్యే సూచన మేరకు ఎమ్మెల్సీ నారాయణ రెడ్డితో కలిసి వివిధ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. మంత్రి కేటీఆర్ అచ్చంపేట అభివృద్ధికి కృషి చేస్తానని గతంలో ఇచ్చిన హామీని గుర్తు చేశారు.

# యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడు బైడెన్ తో టెలిఫోన్ ద్వారా మాట్లాడిన ప్రధాన మంత్రి

హైదరాబాద్ ఏప్రిల్ 27:యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ ఆర్. బైడెన్ తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న, అంటే సోమవారం నాడు, టెలిఫోన్ ద్వారా మాట్లాడారు.

నేత లు ఇరువురు వారి వారి దేశాల లో కోవిడ్-19 స్థితి ని గురించి, ప్రస్తుత కోవిడ్-19 రెండో వేవ్ ను అదుపు లో ఉంచడం కోసం ప్రజల కు టీకా మందు ను ఇప్పించే కార్యక్రమాన్ని శీఘ్రతరం చేయడం, గుణదోష పరీక్ష సంబంధి మందుల సరఫరా ను, వ్యాధి చికిత్స శాస్త్ర సంబంధి సేవల ను, ఆరోగ్య సంరక్షణ సంబంధి సామగ్రి సరఫరా ను బలపరచడం సహా భారతదేశం సాగిస్తున్న ప్రయాసల ను గురించి చర్చించారు.

అధ్యక్షుడు శ్రీ బైడెన్ భారతదేశం తో కలసి పనిచేయగలమని ప్రకటించారు. చికిత్స శాస్త్ర సంబంధి సేవ లు, వెంటిలేటర్ ల వంటి వనరుల ను త్వరగా రంగం లోకి దింపడానికి భారతదేశం చేస్తున్న ప్రయాసల లో, కోవిశీల్డ్ టీకా మందుల ను తయారు చేయడానికి అవసరమైన ముడిపదార్థాల కు సంబంధించిన వనరుల ను గుర్తించడం లో భారతదేశానికి ఊతాన్ని ఇచ్చేందుకు యునైటెడ్ స్టేట్స్ కంకణం కట్టుకుందని ఆయన స్పష్టం చేశారు.

సాయపడటానికి, తోడ్పాటు ను అందించడానికి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు గాను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ హృదయపూర్వక ప్రశంస ను వ్యక్తం చేశారు. వ్యాక్సీన్ మైత్రి మాధ్యమం ద్వారాను, కోవ్యాక్స్, క్వాడ్ వ్యాక్సీన్ కార్యక్రమాల ద్వారా ను ప్రపంచం అంతటా కోవిడ్-19 ని నిరోధించడానికి భారతదేశం వచనబద్ధురాలు అయిందని ఆయన ప్రస్తావించారు.

కోవిడ్-19 కి సంబంధించినటువంటి చికిత్స శాస్త్ర సంబంధి సేవల తో పాటు మందుల తయారీ కి, టీకా మందు ల తయారీ కి అవసరమైన ముడి పదార్థాల, ఉత్పాదకాల సరఫరా చైన్ ల ను సరళమైన విధం గా అందుబాటు లో ఉంచేందుకు సన్నద్ధం కావలసిన అవసరం ఎంతయినా ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు.

కోవిడ్-19 మహమ్మారి నివారణ లో నిమగ్నం కావడం కోసం వ్యాక్సీన్ ను అభివృద్ధిపరచడం లో, వ్యాక్సీన్ ను సరఫరా చేయడం లో భారతదేశం-యుఎస్ భాగస్వామ్యానికి గల అంతర్గత శక్తి ని ఇద్దరు నేత లు దృఢపరచారు. ఈ రంగం లో చేసే కృషి లో సన్నిహిత సమన్వయాన్ని, సహకారాన్ని కొనసాగించవలసింది గా తమ సంబంధిత అధికారులను వారు ఆదేశించారు.

మందుల ను, టీకా మందు లను తక్కువ ఖర్చు లో, వెంటనే అభివృద్ధి చెందుతున్న దేశాల కు అందేలా చూసేందుకు టిఆర్ఐపిఎస్ తాలూకు ఒప్పందం నియమాల లో సడలింపు ను ఇచ్చే అంశం పై భారతదేశం డబ్ల్యు టిఒ లో అభివృద్ధి చెందుతున్న దేశాల కు చొరవ ను కనబరచిన సంగతి ని కూడా అధ్యక్షుడు శ్రీ బైడెన్ దృష్టి కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తీసుకు వచ్చారు.

# కోవిడ్ -19 తాజా మార్గదర్శకాలను విడుదల చేసిన ఆయుష్ మంత్రిత్వశాఖ

హైదరాబాద్ ఏప్రిల్ 27:దేశంలో రెండవ దశ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కోవిడ్ -19 రోగులకు చికిత్స అందిస్తున్న ఆయుర్వేద, యునాని వైద్య డాక్టర్లు అనుసరించవలసిన మార్గదర్శకాలను సవరిస్తూ ఆయుష్ మంత్రిత్వశాఖ ఈరోజు తాజాగా మార్గదర్శకాలను విడుదల చేసింది. హోమ్ ఐసొలేషన్, కోవిడ్-19 నివారణకు సంబంధించి మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఆసుపత్రులలో చేరకుండా అనేక కుటుంబాలు కోవిడ్-19 ని ఎదుర్కోవలసి వస్తున్న నేపథ్యంలో నూతన మార్గదర్శకాల్లో స్వీయ సంరక్షణ, ఇళ్లలో అనుసరించవలసిన విధానాలకు ప్రాధాన్యత ఇచ్చారు.

పురాతన ఆయుర్వేద, యునాని వైద్య విధానాలు, పరిశోధనల ఆధారంగా చేసుకొని వివిధ రంగాలకు చెందిన నిపుణులు సభ్యులుగా వున్న కమిటీ సమర్పించిన నివేదికలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ మంత్రిత్వశాఖ నూతన మార్గదర్శకాలను రూపొందించింది. ప్రస్తుత పరిస్థితుల్లో కోవిడ్-19ని మరింత సమర్ధంగా ఎదుర్కోవడానికి ఈ మార్గదర్శకాలు దోహద పడతాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులు సభ్యులుగా ఆయుష్ మంత్రిత్వశాఖ నెలకొల్పిన ఉన్నత స్థాయి కమిటీ విస్తృతంగా చర్చలు జరిపి నూతన మార్గదర్శకాలు, సలహాలకు రూపకల్పన చేసింది. వీటిని కోవిడ్ -19 అధ్యయనాల కోసం ఏర్పాటైన ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద సైన్సెస్, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ యునాని మెడిసిన్ , ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద మరియు నేషనల్ మెడిసినల్ ప్లాంట్ బోర్డ్ సిద్ధం చేశాయి.

వ్యాధి వివిధ దశల్లో వున్న వారికి వైద్యం అందించే అంశంలో ఈ మార్గదర్శకాలు ఆయుర్వేదం, యునాని వైద్యం అందిస్తున్న డాక్టర్లకు స్వీయ సంరక్షణ, హోం ఐసొలేషన్ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగిస్తాయి. దీనివల్ల దేశంలోని అన్ని ప్రాంతాలల్లో ఒకేవిధమైన చికిత్సా విధానం అమలులోకి వస్తుంది. క్షేత్ర స్థాయిలో కోవిడ్-19 కట్టడికి రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు అమలు చేస్తున్న విధానాల్లో ఈ సిఫార్సులను కూడా అమలు చేయడానికి అవకాశం కలుగుతుంది. కోవిడ్-19 కట్టడి, నివారణకు ఆయుష్ వైద్య విధానాలకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ మార్గదర్శకాలు, సలహాలు దోహదపడతాయి.

ఇళ్లలో ఉంటూనే కోవిడ్-19 బారి నుంచి బయట పడే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా ఆయుష్ విధానాలను అనుసరిస్తూ రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఇవి ఉపకరిస్తాయి. వ్యాధి లక్షణాలు లేనివారికి, వ్యాధి సోకకుండా చూడడానికి, కొద్దిపాటి లక్షణాలు ఉన్నవారికి వైద్యం అందించే అంశంలో డాక్టర్లకు ఈ మార్గదర్శకాలు ఉపకరిస్తాయి.

స్వీయ రక్షణ, ఆరోగ్య రక్షణ అంశాలపై ఆయుష్ మంత్రిత్వశాఖ 29-01-2020న సలహాలను విడుదల చేసింది. భారతదేశంలోనూ, ఇతర దేశాలలోను అందరికి తెలిసిన నాలుగు మూలికలను ఉపయోగిస్తూ సిద్ధం చేసే 'ఆయుష్క్వాత్' (ఆయుర్వేదం) ఉపయోగించి రోగనిరోధకశక్తిని ఎక్కువ చేసుకోవడంతో పాటు ఇతర ప్రయోజనాలను పొందాలని మంత్రిత్వశాఖ సూచించింది. దీనిని తయారు చేయడానికి వస, తిప్పతీగె, అతిమధురం మూలికలను ఉపయోగించి ఈ పొడిని తయారు చేస్తారు.

కోవిడ్-19 రెండవ దశ వేగంగా విస్తరిస్తున్న సమయంలో హోం ఐసొలేషన్ లో వున్న రోగులకు చికిత్స అందించే అంశంలో ఆయుర్వేదం, యునాని చికిత్సా విధానాలకు ప్రచారం కల్పించ వలసిన అవసరం ఉంది. స్వల్ప లక్షణాలు, లక్షణాలతో హోం ఐసొలేషన్ లో ఉన్నవారికి ఆయుష్-64, అశ్వగంధ లాంటి మాత్రలను ఇవ్వవచ్చునని నూతన మార్గదర్శకాల్లో సూచించారు. ఆయుష్ వెబ్ సైట్ లో మార్గదర్శకాలను పొందుపరిచారు. ఇతర ఆయుష్ వైద్య విధానాలకు సంబంధించి త్వరలో విడుదల చేయడం జరుగుతుంది.

# జపాన్ ప్రధాని సుగా యోశీహిదే తో ఫోన్ లో మాట్లాడిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ

హైదరాబాద్ ఏప్రిల్ 27:నేత లు ఉభయులూ వారి వారి దేశాల లో కోవిడ్-19 స్థితి ని గురించి చర్చించడమే కాకుండా ఈ విశ్వమారి ప్రాంతీయ స్థాయి లో, ప్రపంచ స్థాయి లో రువ్వుతున్న వివిధ సవాళ్ల ను గురించి ఒకరి అభిప్రాయాల ను మరొకరి కి తెలియజెప్పుకొన్నారు కూడా. ఈ సవాళ్ల ను అధిగమించడం కోసం భారతదేశం, జపాన్ ల మధ్య సన్నిహిత సహకారం ప్రముఖ పాత్ర ను పోషించగలదంటూ వారు ప్రస్తావించారు. ప్రతిఘాతకత్వాన్ని, వివిధత్వాన్ని కలిగివుండేటటువంటి, విశ్వసనీయం అయినటువంటి సప్లయ్ చైన్ లను ఏర్పాటు చేయడం కోసం, మహత్వపూర్ణమైన సామగ్రి ని, టెక్నిక్ ల ను ఆధారపడదగిన రీతి లో ఇచ్చి పుచ్చుకొంటూ ఉండడం కోసం, తయారీ లోను, నైపుణ్యాల వికాసం లోను కొత్త భాగస్వామ్యాలను అభివృద్ధిపరచడం వంటి కార్యాల సాధన కు కలసి పనిచేయాలి అని నేత లు స్పష్టం చేశారు. ఈ సందర్భం లో, ఇద్దరు నేత లు వారి వారి బలాలను మేళవించడం కోసం, ఇరుపక్షాల కు లాభదాయకమైన ఫలితాల ను దక్కించుకోవడానికి స్పెసిఫైడ్ స్కిల్ డ్ వర్కర్ స్ (ఎస్ఎస్ డబ్ల్యు) అగ్రిమెంటు ను త్వరగా కార్యరూపం లోకి తీసుకు రావలసిన అవసరం ఎంతయినా ఉ ం ద ే న ా ౖ ం ే ం . ముంబయి-అహమదాబాద్ హై స్పీడ్ రైల్ (ఎమ్ఎహెచ్ఎస్ఆర్) ప్రాజెక్టు ను వారి సహకారం తాలూకు ఒక ప్రసిద్ధమైనటువంటి ఉదాహరణ గా కూడా వారు ప్రముఖంగా పేర్కొన్నారు; ఆ ప్రాజెక్టు క్రమయుక్తంగా పురోగమిస్తూ ఉండడాన్ని వారు స్వాగతించారు.

కోవిడ్-19 మహమ్మారి కాలం లో ఒక దేశ పౌరుల కు మరొక దేశం అందించినటువంటి సాయాన్ని, సౌకర్యాలను నేత లు ఇరువురు అభినందించారు; ఈ విధమైన సమన్వయాన్ని ఇక ముందు కూడా కొనసాగించాలని వారు సమ్మతి ని వ్యక్తం చేశారు.

విశ్వమారి తో పోరాడడం లో భారతదేశానికి సహాయాన్ని అందిస్తున్నందుకు ప్రధాని శ్రీ సుగా యోశీహిదే కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ధన్యవాదాలను కూడా తెలియజేశారు. సమీప భవిష్యత్తు లో కోవిడ్-19 స్థితి ఒక కొలిక్కి వచ్చిందా అంటే ప్రధాని శ్రీ సుగా యోశీహిదే భారతదేశానికి విచ్చేసే సందర్భం లో ఆయన కు తాను స్వాగతం పలుకగలుగుతానన్న ఆశాభావాన్ని సైతం శ్రీ నరేంద్ర మోదీ ప్రకటించారు.

# 3131 మెట్రిక్ టన్నుల ద్రవ వైద్య ఆక్సిజన్ (ఎల్.ఎం.ఓ) సరఫరా చేసిన - ఉక్కు కర్మాగారాలు

హైదరాబాద్ ఏప్రిల్ 27:ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగంలోని ఉక్కు కర్మాగారాలు, 2021 ఏప్రిల్, 25వ తేదీన వివిధ రాష్ట్రాలకు 3,131.84 మెట్రిక్ టన్నుల లిక్విడ్ మెడికల్ ఆక్సిజన్ (ఎల్.ఎం.ఓ) ను సరఫరా చేశాయి. కాగా, అంతకుముందు రోజు, 2,894 టన్నుల ఎల్.ఎం.ఓ. ను సరఫరా చేయగా, వారం రోజుల ముందు, సగటున, రోజుకు, 1500 / 1700 మెట్రిక్ టన్నుల ఎల్.ఎం.ఓ. చొప్పున రవాణా చేశాయి. ఏప్రిల్ 25వతేదీన 3,468.6 మెట్రిక్ టన్నుల ఎల్.ఎం.ఓ. ఉత్పత్తి జరిగింది.

నత్రజని, ఆర్గాన్ ఉత్పత్తి ని తగ్గించి, కేవలం ఎల్.ఎం.ఓ. ను మాత్రమే ఉత్పత్తి చేయడం వంటి వివిధ చర్యలు చేపట్టడం ద్వారా, ఉక్కు కర్మాగారాలు ఎల్.ఎం.ఓ. సరఫరాను పెంచగలిగాయి.

ఉక్కు కర్మాగారాలు సాధారణంగా 3.5 రోజులకు సరిపడా ఎల్.ఎమ్.ఓ. ను భద్రతా నిల్వగా, తమ ట్యాంకులలో ఉంచవలసిన అవసరం ఉంది. ఈ నిల్వలను, ఆక్సిజన్ ప్లాంట్ లో ఎప్పుడైనా సమస్య ఏర్పడినప్పుడు ఉపయోగిస్తారు. ఉక్కు ఉత్పత్తిదారుల తో నిరంతరం సంప్రదింపులు జరపడం ద్వారా, ఇంతవరకు 3.5 రోజులకు సరిపడా ఉంచుతున్న భద్రతా నిల్వలను 0.5 రోజులకు తగ్గించడం జరిగింది, తద్వారా ఎల్.ఎం.ఓ. సరఫరా గణనీయంగా పెరిగింది.

ఎల్.ఎం.ఓ. సరఫరా, రవాణాలను వేగవంతంగా, సులభంగా చేయడానికి, నిర్దిష్ట సంఖ్యలో నత్రజని, ఆర్గాన్ ట్యాంకర్లను ఆక్సిజన్ రవాణా చేయడానికి వీలుగా మార్పు చేయాలని, డి.పి.ఐ.ఐ.టి. నిర్దేశించింది. ఈ రోజు కు, 8,345 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 765 నత్రజని ట్యాంకర్లు మరియు 7,642 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 434 ఆర్గాన్ ట్యాంకర్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని ట్యాంకర్లను ఆక్సిజన్ రవాణా చేయడానికి వీలుగా వినియోగించుకోవడానికి పెట్రోలియం మరియు పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (పి.ఈ.ఎస్.ఓ) అనుమతి మంజూరు చేసింది. ఎల్.ఎం.ఓ. ను రాష్ట్రాలకు రవాణా చేయడంలో నెలకొన్న పెద్ద అవరోధాన్ని, ఈ చర్య తొలగించనుంది. ఎల్.ఎం.ఓ. రవాణా చేయడానికి, ప్రస్తుతం, 15,900 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 1172 ట్యాంకర్లు అందుబాటులో ఉన్నాయి.

భిలాయ్ ఉక్కు కర్మాగారంలో, 15 మెట్రిక్ టన్నుల మేర ఎల్.ఎం.ఓ. ఉత్పత్తిని పెంచడం కోసం, తమ ఇతర కార్యకలాపాలు కొంత మేర ఆపివేశారు. అయితే, కొంత మేర, ఈ విధంగా, పనులు ఆపివేయడం వల్ల, వాటి ఉత్పత్తి, అమ్మకాలకు ఎటువంటి అవరోధం ఉండదు. ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో ఉన్న ఇతర ఉక్కు కర్మాగారాలకు కూడా వారి సామర్థ్యాన్ని పెంచే అవకాశాన్ని అన్వేషించడానికి ఇలాంటి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# మిజోరమ్ ముఖ్యమంత్రి తో మాట్లాడిన ప్రధాన మంత్రి; అడవి లో మంటలు చెలరేగినందువల్ల ఏర్పడ్డ స్థితి ని గురించి అడిగి తెలుసుకొన్నారు

హైదరాబాద్ ఏప్రిల్ 27:మిజోరమ్ ముఖ్యమంత్రి శ్రీ జోరామ్ థాంగా తో ఈ రోజున అంటే సోమవారం నాడు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మాట్లాడారు; రాష్ట్రం లోని అటవీప్రాంతాల లో జ్వాల లు చెలరేగిన కారణం గా కొన్ని చోట్ల ఏర్పడ్డ స్థితి ని గురించి ప్రధాన మంత్రి వాకబు చేశారు.

" మిజోరమ్ ముఖ్యమంత్రి శ్రీ జోరామ్ థాంగా తో నేను మాట్లాడి, రాష్ట్రం లో అటవీప్రాంతాల లో అగ్ని కారణంగా కొన్ని చోట్ల ఏర్పడ్డ స్థితి ని గురించి అడిగి తెలుసుకొన్నాను. ఈ గండం నుంచి గట్టెక్కడం లో కేంద్రం వైపు నుంచి సాధ్యమైన అన్ని విధాలు గాను సాయపడుతాం అంటూ హామీ ని ఇచ్చాను. మిజోరమ్ ప్రజల సురక్షత కోసం, మిజోరమ్ ప్రజల శ్రేయం కోసం మనం అందరమూ ప్రార్థిద్దాం" అని శ్రీ నరేంద్ర మోదీ ఒక ట్వీట్ లో పేర్కొన్నారు.

# 30వ తేది వరకు తెలంగాణలో వానలే..



హైదరాబాద్ ఏప్రిల్ 27: రాష్ట్రంలో వానలు ఆగేలా కనిపించడం లేదు. వాతా వరణ అధికారుల సమాచారం ప్రకారం ఈ నెల 30వరకూ వానలు కురవ నున్నాయి. ఇప్పటికే ఏప్రిల్ మొద టివారం చివరి నుంచి వర్షాలు కురస్తుం డగా తాజాగా ఈ నెల 30వరకూ వానలు కురుస్తాయనడంతో వానలు ఇప్పట్లో ఆగేటట్టు లేవని వాతావరణ శాఖ ప్రకటించింది. మరట్వాడా నుంచి ఇంటీరియర్ కర్ణాటక, తెలంగాణ, రాయలసీమ మీదుగా దక్షిణ కోస్తా తమిళ నాడు వరకు సముద్రమట్టానికి 0.9కిమీ ఎత్తు వరకు స్థిరంగా కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో గంటకు 30నుంచి 40కిలోమీటర్ల బలమైన గాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడి తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు తెలంగాణలోని పలు జిల్లాల్లో కురవనున్నట్టు అధికారులు తెలిపారు.

# చందుర్తి లో ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలకేంద్రంలో టీఆరెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు మరాటి మల్లిక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ద్విదశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని భావించినప్పటికీ,కరోనా ఉధృతంగా ఉండడంతో నిరాడంబరంగా జరపాలని అధినాయకత్వం సూచించడంతో కోవిడ్ నిబంధనలమేరకు నిరాడంబరంగా పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నేల స్వయంపాలన కోసం ఈ ప్రాంత స్వేచ్ఛస్వాతంత్రాల కోసం, తెలంగాణ భూమి విముక్తి కోసం, తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ గారు 27.04.2001రోజున టీఆరెస్ పార్టీని స్థాపించారని, 14 సంవత్సరాలు శాంతియుతంగా అహింసా మార్గంలో ఉద్యమం చేసి, ఢిల్లీ పాలకుల మెడలువంచి తెలంగాణ సాధించారని అన్నారు, తెలంగాణ సాధించిన పార్టీ, తెలంగాణాను ఏలుతున్న పార్టీ టీఆరెస్ అని ఎప్పటికైనా తెలంగాణకు రక్షణ కవచం లా ఉండేది టీఆరెస్ పార్టీయేనని అన్నారు,

ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దప్పుల అశోక్, నాయకులు దారం బాల్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్, బొప్ప వెంకన్న, కొండ లక్ష్మణ్, మాదాసు ప్రసాద్, కత్తి శ్రీనివాస్, పత్తిపాక వెంకటేష్, పడిగెల శ్రీనివాస్, బొజ్జ రాములు, తర్రా లక్ష్మణ్, గొల్లపల్లి పర్వారాములు,నలమాస్ వెంకటరెడ్డి, నాయిని నాగరాజు, సమీర్, సతీష్, తిప్పని అజయ్ తదితరులు పాల్గొన్నారు,

# గుడుంబా స్థావరాలపై దాడులు



రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి):చందుర్తి మండలంలో దేవుని తండా, జలపతితండాలో వేములవాడ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో మంగళవారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు, సందర్భంగా 170 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు,ఇట్టి నాటుసారా తయారీకి బాధ్యులు అయినటువంటి వారిని గుర్తించి కేసులు నమోదు చేయనున్నట్లు సీఐ తెలిపారు,

అలాగే చందుర్తి నుండి వేములవాడ రోడ్డు లో వాహన తనిఖీలు చేయగా నాలుగు లీటర్ల నాటుసారా సరఫరా చేస్తున్న టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ ను సీజ్ చేశారు,ఈ దాడుల్లో జిల్లా టాస్కోర్స్ ఎస్సై కిషన్ వేములవాడ ఎస్సైలు శ్రీనివాస్, స్వరూప హెడ్ కానిస్టేబుల్స్ వెంకటేశ్వరరావు, వహీద్ సిబ్బంది హమీద్, శంకర్, సుమన్ సంజీవయ్య, నాగేంద్ర ప్రసాద్, యుగంధర్,లత, రమ్య పాల్గొన్నారు,

# మంచి పేరు తేవాలి: జలమండలి ఎండీ ఎం.దాన కిశోర్

హైదరాబాద్ ఏప్రిల్ 27:ప్రజలకు తాగునీరు సరఫరా చేయడమంటే.. ప్రజలకు సేవ చేసే అదృష్టంగా భావించాలని జలమండలి ఎండీ దాన కిశోర్ అన్నారు. జలమండలి పరిధిలో కొత్తగా మేనేజర్లుగా ఉద్యోగాల్లో చేరిన ఇంజనీర్లకు జలమండలి ఎండీ దాన కిషోర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతో విధులను నిర్వహిస్తూ జలమండలికి మంచి పేరు తేవాలని ఎండీ నూతన ఇంజనీర్లకు సూచించారు. కరోనా వ్యాప్తి నేపథ్యంలో సుమారు వారం రోజుల పాటు జూమ్ మీటింగ్ ద్వారా వర్చువల్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వారం రోజుల్లో వివిధ విభాగాల డైరెక్టర్లు, తాగునీరు, మురుగు నీటి శుద్ధి, ప్రాజెక్టులు, ఫైనాన్స్, పర్సనల్, ఎన్ఆర్‌డబ్ల్యూ, కస్టమర్ కేర్, సీడాక్, ట్రాన్స్‌మిషన్, తాగునీటి శుద్ధి తదితర అంశాలపై మేనేజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు. అనంతరం, వీరికి పోస్టింగ్ ఇచ్చి విధుల్లోకి తీసుకోకున్నారు. వీరికి త్వరలోనే మంత్రి కేటీఆర్ ఉద్యోగ నియామక పత్రాలను అందిస్తారన్నారు. కార్యక్రమంలో జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా? ఎం.సత్యనారాయణ, పర్సనల్ డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

# ఎమ్మెస్సార్ తొలి నుంచి తెలంగాణ పిపాసే!

హైదరాబాద్ ఏప్రిల్ 27:వృద్ధాప్యంతోపాటు కరోనా మహమ్మారి బారిన పడి మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మేనేని సత్యనారాయణ.. అందరూ ముద్దుగా పిలుచుకునే ఎమ్మెస్సార్ కూడా ప్రత్యేక తెలంగాణ పిపాసే. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జిల్లా కేంద్రమైన కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి 1971లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) తరఫున తొలిసారి ఎన్నికయ్యారు.

అప్పటికే తొలి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెస్సార్.. నాటి టీపీఎస్ వ్యవస్థాపకుడు మర్రి చెన్నారెడ్డితో కలిసి పని చేశారు. అందుకే 1971లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తొలుత టీపీఎస్ నుంచి ఎమ్మెస్సార్ గెలుపొందారు. తర్వాత మర్రి చెన్నారెడ్డి ప్రజాతీర్పుకు ద్రోహం చేసి.. టీపీఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసేశారు.

ఆ తర్వాత అంటే దేశంలో ఎమర్జెన్సీ తర్వాత 1977లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో, తిరిగి 1980లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఎమ్మెస్సార్ ఇదే కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రాతినిధ్యం వహించారు. 1984 తర్వాత 2004 వరకు ప్రత్యక్ష ఎన్నికల రాజకీయాల్లో ఆయన పాత్ర కనిపించలేదు..

1999 ఎన్నికలకు ముందు ఉమ్మడి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి గెలుపొందినా.. పార్టీ అధికారంలోకి రాలేదు. కానీ సీఎల్పీ నేతగా ఎన్నికైనందున వైఎస్.. పీసీసీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అంతే కాదు.. కరీంనగర్ జిల్లాకు చెందిన ఎమ్మెస్సార్‌ను పీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో కీలకంగా వ్యవహరించారు.

ముక్కుసూటిగా వ్యవహరిస్తారన్న పేరు ఉన్న ఎమ్మెస్సార్.. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి వైఎస్ తదితరులతోపాటు ప్రముఖ పాత్ర పోషించిన వారిలో ఒకరు. అంతే కాదు వైఎస్ రాజశేఖర రెడ్డిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రతిపాదించి.. కాంగ్రెస్ పార్టీ నేతల నుంచే విమర్శలు కొని తెచ్చుకున్నారు.2004 ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందిన ఎమ్మెస్సార్.. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అప్పుడు పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న ప్రస్తుత టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కే కేశవరావు అత్యంత సన్నిహితులు. వీరిద్దరి మధ్య సంవాదం వల్లే 2006లో కరీంనగర్ లోక్‌సభ ఉప ఎన్నిక వచ్చిందన్న విమర్శ ఉంది.

ప్రజల్లో గూడుకట్టుకుని ఉన్న తెలంగాణ నినాదం 2006 ఉప ఎన్నికల్లో ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గెలుపునకు కారణమైంది. 2009 ఎన్నికల్లో ఎమ్మెస్సార్ గెలుపొందినా మంత్రి పదవి దక్కలేదు. ఆర్టీసీ చైర్మన్‌గా నియమితులయ్యారు.

2014లో తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత ఎమ్మెస్సార్ క్రియాశీల రాజకీయాలకు దూరం అయ్యారు. నాటి నుంచి ఇటీవలి వరకు ఒకటి, రెండు సందర్భాల్లో మినహా ఎప్పుడు బహిరంగంగా ఆయన ప్రజల ముంగిట్లోకి రాలేదు.

# ఆక్సిజన్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్.. ముగ్గురు అరెస్టు

హైదరాబాద్ ఏప్రిల్ 27: స్వచ్ఛంద సంస్థ పేరుతో ఆక్సిజన్ సిలిండర్లను బ్లాక్ మార్కెటింగ్‌కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన హైదరాబాద్ మల్కాజ్‌గిరిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జే.అశోక్ కుమార్ తన సిబ్బందితో రాత్రి పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఓమ్ని వ్యాన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ఆక్సిజన్‌ను అక్రమ రవాణా చేస్తున్నట్లు సమాచారం అందింది. మౌలాలీ, ఈసీఐఎల్ వైపు వెళ్తున్నట్లు సమాచారం.

దీంతో ఎస్‌వోటీ బృందంతో కలిసి ఎస్‌ఐ వాహన తనిఖీలు చేపట్టారు. ఓమ్ని వ్యానును తనిఖీ చేయగా ఐదు ఆక్సిజన్ సిలిండర్లు ఒక్కోటి 150 లీటర్ల సామర్థ్యం కలిగినవి కనుగొనబడ్డాయి. డ్రైవర్ సయీద్ అబ్దుల్లా(30), మహ్మద్ మజార్(37), జీఎం చౌనీ ఆక్సిజన్ సరఫరాకు సంబంధించి డాక్యుమెంట్లు చూపించడంలో విఫలమయ్యారు. వెంటనే వ్యాన్‌తో పాటు ఆక్సిజన్ సిలిండర్లు, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరు ఒక్కో సిలిండర్‌ను రూ.16 వేలకు కొనుగోలు చేసి ఆక్సిజన్ అవసరం ఉన్న రోగులకు రూ.25 వేలకు అమ్ముతున్నారు.

డీసీపీ సురేందర్‌రెడ్డి నేతృత్వంలోని ఎస్‌వోటీ బృందం, ఎస్‌ఐ అశోక్ కుమార్, సిబ్బంది నారాయణ రావు, ఎస్.లాల్యా, సందీప్ కుమార్‌లను రాచకొండ సీపీ మహేశ్ భగవత్ అభినందించారు.

# ప్రజలు చనిపోతున్నారు.. ఆ ఫ్యాక్టరీని తెరవండి: సుప్రీం గ్రీన్‌సిగ్నల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:: తమిళనాడులోని వివాదాస్పద స్టెర్‌లైట్ కాపర్ ప్లాంట్‌ను తెరవడానికి సుప్రీంకోర్టు మంగళవారం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కాలుష్యం తమ ప్రాణాలు తీస్తున్నదంటూ 2018లో స్థానికులు పెద్ద ఎత్తున నిరసన తెలపడంతో ఈ ఫ్యాక్టరీ మూతపడిన విషయం తెలిసిందే.

అయితే ప్రస్తుతం కరోనా కారణంగా దేశంలో ఏర్పడిన ఆక్సిజన్ కొరతను అధిగమించడానికి ఈ ఫ్యాక్టరీలో ఆక్సిజన్ ఉత్పత్తికి సోమవారం తమిళనాడు ప్రభుత్వం వేదాంత లిమిటెడ్ కంపెనీకి అనుమతి ఇచ్చింది. దీనికి సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై మంగళవారం జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది.ఇది జాతీయ సంక్షోభం. ప్రజలు చనిపోతున్నారు. స్థానికులను మనవైపుకు తిప్పుకోవాలి. పౌరుల ప్రణాలను కాపాడటం మన బాధ్యత. ఒక కోర్టుగా మనం జాతికి మద్దతు ఇవ్వాలి. ఇది జాతీయ విపత్తు అని విచారణ సందర్భంగా జస్టిస్ చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. సోమవారమే ఈ ఫ్యాక్టరీలో ఆక్సిజన్ ఉత్పత్తికి తమిళనాడు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

# ఎన్నికలు ఏదైనా టి ఆర్ ఎస్ దే గెలుపు - రాష్ట్ర హస్తకళల అభివృద్ధిసంస్థ చైర్మన్ బొల్లం సంపత్ కుమార్



వరంగల్, ఏప్రిల్ 27: ఎన్నిక ఏదైనా టీఆర్ఎస్ పార్టీదే విజయమని రాష్ట్ర హస్తకళల అభివృద్ధిసంస్థ చైర్మన్ బొల్లం సంపత్ కుమార్ అన్నారు. వరంగల్ లోని 13వ డివిజన్ ఎల్బీ నగర్, ఎస్సీకాలనీ , చెరువు కట్ట, దేవునూరి వీధిబోట్లవాడలో ప్రచారం నిర్వహిస్తూ టీఆర్ఎస్ అభ్యర్థి సురేష్ జోషిని భారీ మెజారిటీతో గెలిపించాలని బొల్లం సంపత్ కుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. టీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాల వారికి అందజేస్తున్నారని అన్నారు. గతంలో సురేష్ జోషి సతీమణి కార్పొరేటర్‌గా ఉన్న సమయంలో డివిజన్‌ను ఎంతగానో అభివృద్ధి చేసిం దని, మరొక్కమారు అవకాశం కల్పించి భారీ మెజారిటీతో గెలి పించాలని బొల్లం సంపత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో టీఆర్ఎస్ కార్య కర్తలు, మహిళా సంఘాల సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మి .. ప్రభుత్వ విప్ బాల్క సుమన్



కరీంనగర్. ఏప్రిల్ 27:(నేటినిజం ప్రతినిధి):ఎద ఇంటి ఆడబిడ్డ ల పాలిట కల్యాణ లక్ష్మి పథకం వరంలా మారిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, చెన్నూరు శాసనసభ్యులు బాల్క సుమన్ పేర్కొన్నారు.

మంగళవారం మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 72 మంది లబ్ధిదారులకు 71,83,352 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి నిరుపేద కుటుంబంలో ఆడపిల్ల వివాహాల కోసం కళ్యాణ లక్ష్మీ ద్వారా అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత తో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# భారత్ మమ్మల్ని వ్యాక్సిన్లు అడగలేదు: అమెరికా

వాషింగ్టన్, ఏప్రిల్ 27:: కరోనా సెకండ్ వేవ్‌తో పోరాడుతున్న ఇండియాకు అవసరమైన అన్ని మందులు, ఆక్సిజన్ తదితర ఇతర వైద్య పరికరాలను అందించనున్నట్లు అమెరికా ప్రకటించిన సంగతి తెలుసు కదా. అయితే ఈ లిస్ట్‌లో వ్యాక్సిన్లు లేకపోవడంపై చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అమెరికా దగ్గర కోట్లాది ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ డోసులు అవసరానికి మించి ఉన్నాయని, వాటిని ఇండియాలాంటి దేశాలకు ఇవ్వాలని ఇండియన్ అమెరికన్లతోపాటు యూఎస్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ కూడా బైడెన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

అయితే ఇండియా అసలు తమను వాడటానికి సిద్ధంగా ఉన్న వ్యాక్సిన్లు అడగనే లేదని బైడెన్ ప్రభుత్వం వెల్లడించింది. మోదీ ప్రభుత్వం వ్యాక్సిన్లు అడగలేదని అమెరికా వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ జెన్ సాకీ వెల్లడించారు. నిజం చెప్పాలంటే ఇప్పటికిప్పుడు మా దగ్గర ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్లు అసలు లేనే లేవు అని ఆమె స్పష్టం చేశారు. సాకీ ప్రెస్ బ్రీఫ్‌లో చాలా వరకు ఇండియాకు సంబంధించిన ప్రశ్నలకే సమాధానాలు చెప్పారు.

రానున్న వారాల్లో ఫెడరల్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) అనుమతి ఇస్తే కోటి డోసుల ఆస్ట్రాజెనెకా వ్యాక్సిన్ రిలీజ్ కానున్నట్లు ఆమె తెలిపారు. మరో 5 కోట్ల డోసులు మే, జూన్ నెలల్లో అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఇండియా సహా ప్రపంచ దేశాలకు ఉన్న కొవిడ్ అవసరాలపై వైట్‌హౌజ్ కొవిడ్ టీమ్, నేషనల్ సెక్యూరిటీ టీమ్స్ పని చేస్తున్నాయని వెల్లడించారు.

ఇండియాలో వ్యాక్సిన్ల కొరత ఉన్నా కూడా వాటిని అడగకుండా కేవలం ఆక్సిజన్, దాని సంబంధిత సరఫరాలు, ఇతర అత్యవసర మందులు ఇవ్వాలని అమెరికాను అడిగినట్లు యూఎస్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఒకరు చెప్పారు. ఇక రెమ్‌డెసివిర్ ఇంజక్షన్లను తయారు చేస్తున్న అమెరికాకు చెందిన గిలీడ్ సైన్సెస్.. ఇండియాకు నాలుగున్నర లక్షల వయల్స్‌ను విరాళంగా ఇస్తుండటం విశేషం.

# టెకీలకు ఊరట : ఉద్యోగులకు అదనంగా వేతనంతో కూడిన సెలవులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:: భారత్ లో కొవిడ్ సెకండ్ వేవ్ విరుచుకు పడుతుండటంతో ఇన్ఫోసిస్ సహా ఐటీ కంపెనీలు తమ ఉద్యోగుల ఆరోగ్యంపై శ్రద్ధ కనబరుస్తున్నాయి. కొవిడ్ కేర్ సౌకర్యాలను విస్తరించడంతో పాటు వైరస్ సోకిన వారు, ఇన్ఫెక్షన్ నుంచి కోలుకుంటున్న ఉద్యోగులకు అదనంగా పెయిడ్ లీవ్ లను ఆఫర్ చేస్తున్నాయి. వీరికి 21 రోజుల అదనపు పెయిడ్ లీవ్ ను మంజూరు చేస్తున్నాయి. ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ బెంగళూరు, పుణేలో తమ ఉద్యోగుల కోసం కొవిడ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేశాయి. పుణే కేంద్రాన్ని రుబీ హాల్ హాస్పిటల్ నిర్వహిస్తుండగా బెంగళూర్ కేంద్రం బాధ్యతలను మణిపాల్ హాస్పిటల్స్ పర్యవేక్షిస్తున్నాయి.

గ్రూప్ ఎంప్లాయి ఇన్సూరెన్స్ కింద కొవిడ్ సంబంధిత వైద్య చికిత్సలను కవర్ చేస్తున్నారు. ఇన్ఫోసిస్ టెస్టింగ్ ల్యాబ్స్ తో కూడా అవగాహన కుదుర్చుకోవడంతో పాటు దేశవ్యాప్తంగా తమ ఉద్యోగులు, కుటుంబ సభ్యుల చికిత్స కోసం 242 నగరాల్లోని 1490 దవాఖానలతో భాగస్వామ్యం ఏర్పాటు చేసుకుంది. ఇక కొవిడ్ సోకిన ఉద్యోగులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు కంపెనీ మెడికల్ ఇన్సూరెన్స్ కవరేజ్ వర్తింపచేస్తామని క్యాప్ జెమిని పేర్కొంది. మరో దేశీ ఐటీ దిగ్గజం విప్రో తమ బెంగళూర్ ఎలక్ట్రానిక్ సిటీ క్యాంపస్ లో ఉద్యోగుల కోసం గత వారం వ్యాక్సినేషన్ క్యాంప్ నిర్వహించింది.

# మే చివరి నాటికి 44 ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు : ఢిల్లీ సీఎం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:: దేశ రాజధాని ఢిల్లీలో మే చివరి నాటికి 44 ఆక్సిజన్ ప్లాంట్లు అందుబాటులోకి వస్తాయని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. ఇందులో ఎనిమిదింటిని కేంద్రం ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కొవిడ్ పరిస్థితిపై విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. గతవారంలో ఉన్న ఆక్సిజన్ సంక్షోభం నుంచి గణనీయంగా మెరుగుపడినట్లు తెలిపారు. బ్యాంకాక్ నుంచి 18 ట్యాంకర్లను (ఆక్సిజన్) దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. బుధవారం నుంచి దేశ రాజధానికి చేరుకుంటాయని, ఈ మేరకు రవాణా కోసం వైమానిక దళం విమానాలను ఉపయోగించుకునేందుకు కేంద్రాన్ని అనుమతి కోరినట్లు చెప్పారు. చర్చలు జరుగుతున్నాయని, విజయ వంతమవుతాయనే ఆశాభావంతో ఉన్నట్లు పేర్కొన్నారు.

ఫ్రాన్స్ నుంచి 21 రెడీ టూ ఆక్సిజన్ ప్లాంట్లను దిగుమతి చేసుకుంటున్నామన్నారు. వాటిని వెంటనే వాడుకలోకి తీసుకురావచ్చని, వాటిని వివిధ హాస్పిటళ్లలో ఏర్పాటు చేస్తామని, తద్వారా హాస్పిటళ్లలో ఆక్సిజన్ సంక్షోభం పరిష్కరించడంలో సహాయపడుతుందన్నారు. ఈ సందర్భంగా సహాయం అందించిన కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. కలిసికట్టుగా పని చేసి కొవిడ్‌పై యుద్ధంలో విజయం సాధిస్తామని పేర్కొన్నారు. అలాగే మే 10 నాటికి 1200 ఐసీయూ పడకలు ఏర్పాటు చేస్తామని, సహాయం అందించాలని నాలుగైదు రోజులుగా పారిశ్రామికవేత్తలకు లేఖలు రాసినట్లు తెలిపారు. ఈ మేరకు వారి నుంచి అద్భుతమైన స్పందన వస్తుందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్‌బీఐలో 5 వేల క్లర్క్ పోస్టులు.. దరఖాస్తులు ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:: దేశంలో అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) వివిధ బ్రాంచీల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుద లయింది. ఆసక్తి, అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని కోరింది. ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చే నెల 17 అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 5 వేల ఖాళీలను భర్తీ చేయనుంది. ఇందులో క్లర్క్ పోస్టులతోపాటు క్లరికల్ క్యాడర్‌లో జూనియర్ అసోసియేట్ (కస్టమర్ సపోర్ట్ అండ్ సేల్స్) పోస్టులు ఉన్నాయి. అభ్యర్థులకు స్థానిక భాష తెలిసి ఉండాలి.

**అర్హతలు:** ఏదైనా డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అభ్యర్థులు 20 నుంచి 28 ఏండ్ల మధ్య వయస్సు లేదా 1993, ఏప్రిల్ 2 నుంచి 2021, ఏప్రిల్ 1 మధ్య జన్మించి ఉండాలి.

**ఎంపిక ప్రక్రియ:** ఆన్‌లైన్ రాతపరీక్ష. పరీక్ష ప్రిలిమినరీ, మెయిన్స్ అని రెండు విభాగాలుగా ఉంటుంది.

**పరీక్ష విధానం**

ప్రిలిమినరీ.. మొత్తం 100 మార్కులకు ఉంటుంది. ప్రశ్నలు అన్ని ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. నిర్ణీత సమయం లోపు సెక్షన్‌ను పూర్తిచేయాల్సి ఉంటుంది. ఇందులో ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 30 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం 30 మార్కులకు ఉంటుంది. న్యూమరికల్ ఎబిలిటీ, రీజనింగ్ ఎబిలిటీ నుంచి 35 ప్రశ్నల చొప్పున ప్రశ్నలు అడుగు తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు చొప్పున 70 మార్కులు ఉంటాయి. మూడు విభాగాలకు 20 నిమిషాల చొప్పున మొత్తం గంట సేపట్లో పరీక్ష రాయాలి. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు.మెయిన్.. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించినవారు మెయిన్స్ పరీక్ష రాయవచ్చు. ఇందులో మొత్తం 190 ప్రశ్నలు అడుగుతారు. వాటికి 200 మార్కులు కేటాయించారు. పరీక్షను 2.40 గంటల సమయంలో పూర్తిచేయాలి. జన రల్ లేదా ఫైనాన్షియల్ అవేర్‌నెస్ (50 మార్కులు, 50 ప్రశ్నలు), జనరల్ ఇంగ్లిష్ (40 మార్కులు, 40 ప్రశ్నలు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (50 మార్కులు, 50 ప్రశ్నలు), రీజనింగ్ ఎబిలిటీ, కంప్యూటర్ ఆప్టిట్యూడ్ (50 ప్రశ్నలు, 60 మార్కులు) నుంచి ప్రశ్నలు అడుగుతారు.

ఎప్లికేషన్ విధానం: ఆన్‌లైన్‌లో
దరఖాస్తులు ప్రారంభం: ఏప్రిల్ 27
దరఖాస్తులకు చివరితేదీ: మే 17
ప్రిలిమినరీ పరీక్ష: జూన్ లో
మెయిన్ ఎగ్జామ్: జూలై 31
వెబ్‌సైట్‌ఫ https://www.sbi.co.in/careers

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి



వికారాబాద్, ఏప్రిల్ 27:: జిల్లాలోని తాండూరులో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. తెలంగాణ సర్కార్ రైతులకు ఇబ్బందులు రావొద్దనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అన్నదాతలకు అండగా ఉంటుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ విఠల్ నాయక్, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఉన్నారు.

# కూలిపోయే స్థితిలో బస్టాండ్ - అంతర్జాతీయ స్థాయిలో రైల్వే స్టేషన్- బండి సంజయ్..



వరంగల్, ఏప్రిల్ 27: వరంగల్ పట్టణానికి ఎంతో అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న టి ఆర్ ఎస్ నేతలు ఒక్కసారి బస్టాండ్ కు వెళ్లి చూడాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కోరారు.. వరంగల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా ఆయన నేడు పలు డివిజన్ లలో బిజెపి అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధీనంలోని బస్టాండ్ కూలిపోయే స్థితిలో ఉంటే కేంద్ర ప్రభుత్వం రైల్వే శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న వరంగల్ రైల్వే స్టేషన్ అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయిలో ఉందని అన్నారు? కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఈ ఒక్క రైల్వే స్టేషన్ చాలని అన్నారు? వరంగల్ కార్పొరేషన్ లో బి జెపి కి ప్రాతినిధ్యం లేకపోయినా కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయిలు వరంగల్ అభివృద్ధికి ఇచ్చిందని అన్నారు.. వడ్డించేవాడికి అధికారం ఇస్తేనే న్యాయం జరుగుతుందని అన్నారు.. రాబోయే రోజుల్లో ఓరుగల్లులో కరోనా కంటే ఘోరమైన పరిస్థితి తలలు నరికే పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తూ, తలలు నరికే పార్టీ కావాలా ..కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చే అభివృద్ధి చేసే పార్టీ కావాలా ఓటర్లే ఆలోచించాలని అన్నారు..హైదరాబాద్ లో వరదలు వస్తే ఇంటింటికి రూ 10 వేలు ఇచ్చిన టిఆర్ ఎస్ వరంగల్ లో వరదలు వస్తే ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.. ఈ ఎన్నికలలో గెలుపు కోసం అధికార పార్టీ కోట్లాది రూపాయిలను దించాయని అంటూ ఆ పార్టీ నుంచి డబ్బులు తీసుకుని బిజెపికి ఓటు వేయాలని కోరారు..

# పారిశుద్ధ్య పనులపై మేయర్ ఫోకస్

హైదరాబాద్ ఏప్రిల్ 27:ఎల్‌బీనగర్ జోన్‌లోని ఉప్పల్ నియోజక వర్గానికి చెందిన పది డివిజన్లలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, చెరువులను, నాలాలను, శ్మశాన వాటికలతో పాటు ఇతర పనులను నగ ర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పరిశీలించారు. సోమవా రం ఉదయం 6.30 గంటలకు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పర్యటన మొదలై సాయంత్రం 4 గంటలకు ముగిసింది. ఉప్పల్ ఎంఎల్ఏ బేతి సుభాష్‌రెడ్డి, డివిజనల్ కార్పొరేటర్లతో కలిసి ఉప్పల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా తొలుత హబ్సిగూడ డివిజన్‌లో జరుగుతున్న సోడి యం హైపో క్లోరైడ్ ద్రావకం స్ప్రే పనులను పర్యవేక్షించా రు. ఆ తర్వాత హబ్సిగూడ మెట్రో స్టేషన్ వద్ద స్వయంగా స్ప్రే చేశారు. హబ్సిగూడలోని పెద్ద చెరువును స్థానిక ఎంఎల్ఏ బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ చేతన్‌లతో కలిసి సందర్శించారు. చెరువును సుందరీకరించి నాలాలను బాగు చే స్తామని హామీ ఇచ్చారు.రామంతాపూర్‌లోని డివిజన్‌లో చిన్న చెరువును కూడా మేయర్ సందర్శించారు. అక్కడ పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలన్నారు. ఆ చెరువు సుందరీకరణ పనులను త్వరలో చేపడుతామన్నా రు. ఎంఎల్ఏతో పాటు స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవా ణి, మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న పాల్గొన్నారు. ఉప్పల్ డివిజన్‌లోని సర్కిల్ పార్కును పరిశీలించి, ఆ తర్వాత నల్ల చెరువును, బతుకమ్మ కుంటను అభివృద్ధి చేస్తామన్నారు. స్థానికంగా అక్కడ పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలిగించాలని ఆదేశించారు, చిలుకానగర్ డివిజన్, కళ్యాణపురి రోడ్డులోని ఉన్న హైటెన్షన్ అండర్ గ్రౌండ్ పనులను త్వరలోనే చేపడుతామన్నారు. బీరప్పగడ్డలోని విస్తార ఎన్‌క్లేవ్ వద్ద విరిగిపోయిన కల్వర్టును పునరుద్ధరణ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నాచారం డివిజన్‌లోని ఎర్రగుంట వద్ద పటేల్ కుంట నాలా, బస్తీ దవాఖానా, శ్మశాన వాటిక, ఇందిరానగర్ కల్వర్టు సందర్శించారు.

# ఝూఠగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి : మంత్రి హరీష్ రావు



సిద్దిపేట, ఏప్రిల్ 27:: బీజేపీ నాయకుల కల్లిబొల్లి మాటలు నమ్మొద్దు.. ఝూఠగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని మంత్రి హరీష్ రావు సిద్దిపేట ఓటర్లకు సూచించారు. సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా లింగారెడ్డిపల్లి, రేణుక నగర్ వార్డుల్లో హరీష్ రావు ప్రచారం నిర్వహించారు.

తెలంగాణకు కేంద్రం రూ. 135 కోట్లు ఇచ్చిందని బీజేపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. కానీ కేంద్రం తెలంగాణకు రూ. 135 ఇచ్చిన దాఖలాలు లేవని మంత్రి స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వంలో అన్ని ధరలు పెరిగాయన్నారు. పెరిగిన ధరలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలను ఆదుకోని నాయకులు.. ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. దళితుల కోసం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. వెయ్యి కోట్లతో సీఎం దళిత్ ఎంపవర్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు నామినేటేడ్ పదవులు ఇచ్చి గౌరవించుకుంటామని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

# ఎమ్మెస్సార్ మృతికి ఏపీ సీఎం జగన్ సంతాపం

అమరావతి, ఏప్రిల్ 27:: తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి, కాంగ్రెస్ కురువృద్ధుడు ఎం సత్యనారాయణరావు (ఎమ్మెస్సార్ ) మృతికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెస్సార్ కుటుంబసభ్యులకు, అభిమానులకు జగన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెస్సార్ ఆత్మకు శాంతి కలుగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# రసాయన ఆయుధ ప్రయోగం అమానవీయం..!

## (29 ఏప్రిల్ ‘ రసాయన యుద్ధ క్షతగాత్రుల స్మారక దినం’ సందర్భంగా)

‘అంతర్జాతీయ రసాయన ఆయుధాల సమావేశం’లో తీసుకున్న నిర్ణయాలు 29 ఏప్రిల్ 1997 నుంచి అమలులోకి వచ్చాయి. 11 నవంబర్ 2005న ఐక్యరాజ్యసమితి నిర్వహించిన 10వ సర్వసభ్య సమావేశంలో నిర్ణయించిన ప్రకారం ప్రతి ఏటా 29 ఏప్రిల్ రోజున ‘రసాయన యుద్ధ క్షతగాత్రుల స్మారక దినం’ పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ వేదికగా రసాయన యుద్ధ క్షతగాత్రులకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ, ప్రాణాలు కోల్పోయిన మిలియన్ల ప్రజల ఆత్మశాంతికి ప్రార్థనలు చేయడం, విష రసాయనాల పట్ల అవగాహన మరియు రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించాలనే ఉద్యమాలు చేపడతారు. ప్రపంచవ్యాప్తంగా 193 దేశాల సభ్యత్వం కలిగిన 98 శాతం అంతర్జాతీయ సమాజం ఏకగ్రీవంగా అంగీకరించినట్లు ‘రసాయన ఆయుద్ధాల నిషేధ సంస్థ (ఆర్గనైజేషన్ ఫర్ ది ప్రొహిబిషన్ ఆఫ్ కెమికల్ వెపన్స్, ఓపిసిడబ్ల్యూ)’ సూచనల ప్రకారం రసాయన ఆయుద్ధాలను నిషేధించాలనే విషయాలను మరోసారి పునరుద్ఘాటించడం జరుగుతుంది. ఓపిసిడబ్ల్యూ చొరవను గుర్తించిన నోబెల్ పురస్కార కమిటీ 2013లో ఆ సంస్థకు ‘నోబెల్ శాంతి బహుమతి’ని కూడా ప్రకటించడం ముదావహం. 30 నవంబర్ రోజున కూడా ‘రసాయన ఆయుద్ధ క్షతగార్తుల స్మారక దినం’ పాటించిన జరుగుతున్నదని గుర్తుంచుకోవాలి.

1914–18 మధ్య జరిగిన ప్రపంచ యుద్ధం–?లోనే విచక్షణారహితంగా రసాయన ఆయుద్ధాలను విరివిగా వినియోగించడం చరిత్రలో మరిచిపోలేని చీకటి కోణంగా నిలిచింది. ఈ మహా విపత్తులో లక్షకు పైగా మరణాలు మరియు మిలియన్ల ప్రజలు గాయపడడం మరిచి పోలేని అమానవీయ దుర్ఘటనగా నిలిచింది. అదృష్టవశాత్తు 1939–45 మధ్య జరిగిన ప్రపంచ యుద్ధం–?లో ఎలాంటి రసాయన ఆయుధాలు వినియోగించక పోవడంతో అపార ఆస్థి ప్రాణ నష్టం నివారించినట్లు అయ్యింది. రసాయన ఆయుద్ధాలు సృష్టించే ఆస్థి ప్రాణ నష్టాలు మరియు క్షతగాత్రుల రోదనలకు చలించిన అంతర్జాతీయ సమాజం 1993లో ‘రసాయన ఆయుధాల సమావేశం’ నిర్వహించి భవిష్యత్తులో రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

ఓపిసిడ్ల్యూ నిర్వచనం ప్రకారం మానవాళి ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించడంతో పాటు ప్రాణాలు సహితం హరించగల రసాయనాలను ‘రసాయన ఆయుధాలు’గా వర్గీకరిస్తారు. రసాయన ఆయుధాల్లో న్యూక్లియర్, బయలాజికల్, రేడియోలాజికల్ మరియు మాస్ డిస్ట్రక్షన్ వెపన్స్ అనబడే వర్గాలు ఉన్నాయి. మానవ శరీరంపై వాటి దుష్ప్రభావాన్ని బట్టి బ్లిస్టర్ ఏజంట్లు (ఫాస్జీన్ ఆక్షిమ్, లివిసైట్, మస్టర్డ్ గ్యాస్), నర్వ్ ఏజెంట్లు (సరిన్, సోమన్, తబున్), బ్లడ్ ఏజెంట్లు (సయనోజన్ క్లోరైడ్, హైడ్రోజన్ సయనైడ్), ఛోకింగ్ ఏజెంట్లు (క్లోరోపిక్రిన్, ఫాసజీన్, క్లోరిన్), లాక్రిమేటరీ ఏజెంట్లు (టియర్ గ్యాస్, పెప్పర్ స్ప్రే) లాంటి రసాయన ఆయుధాలు ఉన్నాయి. మానవ నిర్మిత ‘వీఎక్స్’ అనే రసాయన ఆయుధం అత్యంత ప్రమాదకారి అని గుర్తించారు. అమెరికా, ఉత్తర కొరియా లాంటి పలు దేశాల్లో నేటికీ రసాయన ఆయుధాల నిల్వలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. వాయు/ద్రవ/ఘన రసాయన ఆయుధ వినియోగంతో మానవాళి మాత్రమే కాకుండా సకల జీవరాశి కూడా దుష్ప్రభావానికి గురి అవుతుంది. రసాయన విషప్రభావానికి లోనైనపుడు చర్మం, కళ్ళు, ఊపిరితిత్తులు, వాయునాళం లాంటి అవయవాలు దుష్ప్రభావానికి గురి అవుతాయి. రసాయన ఆయుధ విష ప్రభావంతో ఊపిరి సమస్య, ఉక్కిరిబిక్కిరి కావడం, స్పర్శ చికాకు, కేంద్ర నాడీ మండలానికి నష్టం, కళ్ళు / ముక్కులోంచి నీరు కారడం, రక్తంలోకి విష రసాయనాలు చేరడం లాంటి తీవ్ర సమస్యలు ఉత్పన్నమై చివరకు మరణం కూడా కలుగవచ్చు. రసాయన ఆయుధాలతో మానవాళి, జీవరాశులు మరియు పర్యావరణం కూడా ప్రభావితం అవడం వల్ల అపార దీర్ఘకాలిక నష్టం వాటిల్లుతుంది. చైనా సంధించిన జీవ ఆయుధంగా భావిస్తున్న కరోనా మహమ్మారి వల్ల మానవాళి మాత్రమే భయపడుతున్నారు. రసాయన ఆయుధాల వల్ల మానవ జాతితో పాటు సమస్త జీవరాసులు, పర్యావరణం కూడా విష ప్రభావానికి గురి కావడం జరుగుతుంది. కరోనా వలె రసాయన ఆయుధాలకు కూడా పేద ధనిక విచక్షణలు లేవు. వాటి ముందు అందరూ సమానమే. ఇలాంటి అత్యంత ప్రమాదకర రసాయన ఆయుధాల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని సమస్త మానవ సమాజం ముక్తకంఠంతో కోరుతున్నది. విభేదాలను చర్చలతో, పట్టువిడుపులతో పరిష్కరించుకుంటూ, యుద్ధాలు లేని ప్రపంచాన్ని మానవీయ కోణంలో ప్రేమల ఇటుకలతో నిర్మించుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# భారత్‌కు 700 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు పంపిన ఐర్లాండ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:: కరోనాతో పోరాడుతున్న భారత్‌కు సహాయం అందించేందుకు పలు దేశాలు ముందుకు వస్తున్నాయి. తాజాగా.. ఐర్లాండ్ సైతం భారత్‌కు 700 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు, ఇతర వైద్య సామగ్రిని భారత్‌కు పంపిస్తున్నట్లు ప్రకటించింది. బుధవారం ఉదయం వరకు సామగ్రి భారత్‌కు చేరుకుంటుందని ఐరిష్ రాయబార కార్యాలయం తెలిపింది. భారత్‌కు అండగా ఉంటామని.. మహమ్మారిని ఎదుర్కోవడంలో మరింత సహాయం చేసేందుకు చూస్తున్నామని ఐరిష్ రాయబారి బ్రెండన్ వార్డ్ తెలిపారు.

భారత్‌లోని పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. మన ‘ఆరోగ్య వ్యవస్థలో భారతీయ వైద్య నిపుణులు ముఖ్యమైన వారు’ అని అన్నారు. ఇదిలా ఉండగా.. దేశంలో రికార్డు స్థాయిలో కరోనా కేసులు నమోదవుతున్నాయి. దీంతో ఆసుపత్రులు నిండిపోగా.. ఆక్సిజన్ కొరత, తదితర వైద్య సదుపాయాల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికే యుఎస్, జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్, ఆస్ట్రేలియా, సింగపూర్, ఇజ్రాయెల్ సహా అనేక దేశాలు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూరోపియన్ యూనియన్ ఇప్పటికే అత్యవసర వైద్య సహాయం ప్రకటించాయి.

ఐడీఏ ఐర్లాండ్ భారత డైరెక్టర్ తనాజ్ బుహరివాల్లా మాట్లాడుతూ ఐరిష్ ప్రభుత్వం కరోనా మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఇండియాకు సహాయం చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. భారత్, ఐర్లాండ్ దశాబ్దాలుగా మంచి సంబంధాలను కలిగి ఉన్నాయని, ఈ క్లిష్ట సమయంలో వైరస్‌కు వ్యతిరేకంగా యుద్ధంలో మద్దతు ఇవ్వడానికి, ఆరోగ్య కార్యకర్తలకు సహాయం చేయడానికి ముందుకు వచ్చినందుకు సంతోషంగా ఉన్నామని బుహరివాల్లా పేర్కొన్నారు

# నాలుగో రోజు పతనమైనా.. వన్నె తగ్గని బంగారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:: బంగారం ధరలు మంగళవారం వరుసగా నాలుగో రోజు పడిపోయాయి. మంగళవారం మల్టీ కమొడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ జూన్ ఫ్యూచర్స్ ధర 0.09% (రూ.42) తగ్గింది. తులం బంగారం ధర రూ.47,420 వద్ద ట్రేడయింది. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బంగారం తులం బంగారం ధర రూ.47,462గా నమోదైంది. గతవారం ఎంసీఎక్స్ ట్రేడింగ్లో తులం బంగారం ధర రూ.48,400 పలికి ఆల్ టైమ్ రికార్డు నెలకొల్పింది.

మరోవైపు వెండి ధర కూడా ట్రేడింగ్లో స్వల్పంగా పతనమైంది. ఎంసీఎక్స్ సిల్వర్ మే ఫ్యూచర్స్ ధర స్వల్పంగా 0.08 శాతం పతనమై రూ.68,626 వద్ద స్థిర పడింది. సోమవారం ముగింపులో రూ.68,680 వద్ద స్థిరపడింది.

ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ధర 0.10 శాతం పెరిగింది. ఔన్స్ బంగారం ధర 1,782 డాలర్లకు పలికింది. మరోవైపు వెండి స్పాట్ ధర ఔన్స్ కు 0.20 శాతం పెరిగి 26.25 డాలర్లకు ఎక్కువైంది. సుదీర్ఘకాలం స్పాట్ గోల్డ్ ధర 1760 డాలర్ల వద్ద తచ్చాడి.. తిరిగి 1820 డాలర్లకు చేరుతుందని బులియన్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

ఫెడ్ రిజర్వు సమావేశం మరో రెండు రోజుల్లో జరుగనుండగా అమెరికా ప్రభుత్వ బాండ్లు, డాలర్ విలువ బంగారం ధరలను ఖరారు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తుండటం గమనార్హం. ఫెడ్ నిర్ణయాన్ని బట్టి ఇన్వెస్టర్లు తమ వైఖరిని ఖరారు చేయనున్నారు.

ఈ ఏడాది తులం బంగారం ధర ఆరు శాతం పతనమైంది. కొవిడ్ రెండో వేవ్ ఉద్ధృతంగా సాగుతున్న వేళలో బంగారంపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. డాలర్ ఇండెక్స్ 0.16 శాతం పెరిగింది. దీంతో ఇతర కరెన్సీలతో పోలిస్తే బంగారం మరింత వ్యయ భరితం కాగలదని అంచనా. డాలర్ విలువ పడిపోయి, రూపాయి విలువ పెరుగనున్నది.

# రాష్ట్రసాధన.. స్వపరిపాలన



హైదరాబాద్ ఏప్రిల్ 27: టీఆర్ఎస్ పార్టీ 20వ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణను సాధించి ఆత్మగౌరవాన్ని చాటిన గులాబీ జెండాను ప్రతి జిల్లాలో, మండలాల్లో, పట్టణాల్లో, గ్రామాల్లో కొవిడ్ నిబంధనలు పాటిస్తూ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరణ చేపట్టాలని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరోనా నేపథ్యంలో పార్టీ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపలేకపోతున్నామని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించి, తెలంగాణను అభివృద్ధిపథంలో ముందుకు తీసుకువెళుతున్న టీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండాను ప్రతి ఇంటిపై ఎగరవేద్దాం? మన ఆత్మగౌరవాన్ని మరోమారు చాటుదామని ఆయన అన్నారు. ఇక తెలంగాణభవన్‌లో పార్టీ సెక్రటరీ జనరల్ కేకేశవరావు మంగళవారం పార్టీ జెండా ఆవిష్కరణ చేయనున్నారు.

తెలంగాణ రాష్ట్రసమితి ద్విదశాబ్ది వేడుకలను ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని భావించింది. కానీ కరోనా సెకండ్ వేవ్ తుఫాన్‌లా వచ్చి పడడంతో వేడుకలు రద్దు చేసుకుంది. 2001 ఏప్రిల్ 27న కేసీఆర్ ఎత్తిన గులాబీ జెండా దేశ రాజకీయాల్లో సంచలనమై.. లక్ష్యసాధనలో తిరుగులేని రీతీగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా కేసీఆర్ ఉద్యమ పార్టీని స్థాపించి తొలి అడుగు వేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక వ్యవస్థగల భారతదేశంలో తెలంగాణ రాష్ట్ర సమితిది ప్రత్యేక చరిత్ర. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటికే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన కేసీఆర్.. డిప్యూటి స్పీకర్ పదవికి 2001, ఏప్రిల్ 21న రాజీనామా చేశారు. వారం రోజుల్లోనే పార్టీ ప్రకటించారు.

పదవీ త్యాగపునాది మీద, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షతో టీఆర్ఎస్ ఆవిర్భవించింది. రాజకీయ ప్రక్రియ ద్వారానే తెలంగాణ వస్తుందని నమ్మిన కేసీఆర్.. అదే విజన్‌తో 14 ఏళ్లపాటు ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. 2001, మే 17న తెలంగాణ ‘సింహగర్జన’ భారీ బహిరంగ సభలోనే కేసీఆర్ రాజకీయ పోరాటం ద్వారానే తెలంగాణ సాధిస్తామని ప్రకటించారు. ఇక నాటి నుంచి రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడలు మొదలయ్యాయి.

2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు, నాటి కాంగ్రెస్ అధినేత్రి సోనియాతో కరీంనగర్‌లో ప్రత్యేక తెలంగాణ ఇస్తామని ప్రకటింపజేయడం, రాష్ట్రపతి ప్రసంగంలో తెలంగాణ అంశాన్ని చేర్చడం కీలక మైలురాళ్ళు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో చేరిన తర్వాత దేశంలోని 35 పార్టీల అభిప్రాయాలను తెలంగాణకు అనుకూలంగా తీసుకు రావడం లాంటివన్నీ తెలంగాణ సాధనకు మార్గం సుగమం చేసిన ఎత్తుగడలుగా విశ్లేషకులు అభివర్ణిస్తారు.

**కేసీఆర్ దీక్ష టర్నింగ్ పాయింట్**

‘కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో’ అంటూ 2009, నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టగా, ఉద్యమ చరిత్రలో ఇది టర్నింగ్ పాయింట్. కేంద్ర ప్రభుత్వం వెంటనే దిగొచ్చింది.

2009, డిసెంబర్ 9న నాటి హోం మంత్రి చిదంబరం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభి స్తున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత అనేక రాజకీయ వ్యూహాలు, ఎత్తుగడలతో తెలంగాణ బిల్లును ఆమోదింపజేసుకోగా, సాధించిన రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వానికే ప్రజలు జైకొట్టారు. టీఆర్ఎస్‌ను అపూర్వంగా ఆదరించారు. 2014 జూన్ 2న అపాయింట్‌డే నుండి ఇప్పటిదాకా.. కేసీఆర్ నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. వరుసగా రెండు టర్మ్‌లు ప్రజలు టీఆర్ఎస్‌ను ఆశీర్వదించగా, పంచాయతీ నుండి పార్లమెంట్ దాకా.. అన్ని ఎన్నికల్లో టీఆర్ఎస్ వైపే జనం మొగ్గుచూపుతున్నారు. రెండు దశాబ్దాల క్రితం.. పిడికెడు మందితో కేసీఆర్ ప్రారంభించిన టీఆర్ఎస్ ఇపుడు 65లక్షల గులాబీ సైన్యంతో దుర్భేధ్యంగా ఉంది. కేసీఆర్ నాయకత్వపటిమ, వ్యూహాలు, ఎత్తుగడలు.. టీఆర్ఎస్‌ను శిఖరస్థాయికి చేర్చాయి.

# వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి



హైదరాబాద్ ఏప్రిల్ 27: వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి. డ్యూటీ ప్రాంతాల్లోనే నివాసం ఉండాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తాండూరులోని జిల్లా దవాఖానను మంత్రి సందర్శించి వ్యాక్సినేషన్ సెంటర్‌ను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో కొవిడ్- 19 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. గ్రామాల్లో సర్పంచ్ లు,సెక్రటరీలు అలెర్ట్ గా ఉండాలన్నారు. వ్యాక్సినేషన్ సెంటర్‌లు ,కరోనా టెస్టులు దూరంగా ఉండేటట్లు చూడాలి. అవసరం ఉంటే గ్రామాల్లో ఖాళీగా ఉన్న పాఠశాలలను వాడుకోవాలని అధికారులకు సూచించారు.

జిల్లా పరిధిలో ఎప్పటికప్పుడు ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానల్లో ఖాళీగా ఉన్న బెడ్ ల వివరాలు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. కరోనా రెండో దశ వేగంగా వ్యాప్తి చెందుతున్నందున పకడ్బందీ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

తెలంగాణ వ్యాప్తంగా మే 1 నుంచి ప్రారంభం అయ్యే వ్యాక్సినేషన్ ప్రక్రియకు సంబంధించి ప్రణాళికలు రూపొందించాలన్నారు. వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బందితో పాటు, ఆశ కార్యకర్తలు కొవిడ్ 19 పై పోరాటం చేస్తున్నారు. వారి కృషి ప్రశంసనీయమని అభినందించారు. మెడికల్, రెవెన్యూ తో పాటుగా పోలీస్ శాఖ వారు సమన్వయంతో పని చేయాలన్నారు.

జిల్లా పరిధిలో ని మహావీర్ దవాఖానలో 150బెడ్లు, సాయి డెంటల్ కళాశాల లో 50 బెడ్లు అందుబాటులో ఉన్నాయి. తాండూరు దవాఖానలో 50 బెడ్లకు అదనంగా మరో 50 బెడ్లు కోవిడ్ బాధితుల కోసం ఏర్పాటు చేస్తామన్నారు. కరోనా జాగ్రత్తలు పాటిస్తూ అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి , కలెక్టర్ పౌసుమి బసు, జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ మురళి, మునిసిపల్ చైర్ పర్సన్ స్వప్న, అడిషనల్ కలెక్టర్‌లు మోతీలాల్,చంద్రయ్య ఉన్నారు.

# గాంధేయ మార్గంలో తెలంగాణ : మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట, ఏప్రిల్ 27: : ఎటువంటి అలజడులకు, అరాచకాలకు తావు లేకుండా గాంధీ చూపిన మార్గానికే వన్నె తెచ్చిన యోధుడు సీఎం కేసీఆర్ అని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. శాంతియుత స్వభావానికి గాంధీజీ మారుపేరు అయితే.. అదే శాంతి స్వభావానికి మరింత పదును పెట్టి గమ్యాన్ని చేరుకున్న కేసీఆర్ అని ఆయన కొనియాడారు.

టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోనీ తన నివాస గృహంలో పార్టీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కొవిడ్ నిబంధనలు పురస్కరించుకుని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సాదా సీదాగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందు పరచిన అంశాన్ని అవకాశంగా వినియోగించుకుని తెలంగాణా రాష్ట్రాన్ని సాధించిన ఘనమైన చరిత్ర సీఎం కేసీఆర్‌ది అని తెలిపారు.

రాజకీయ పార్టీతో ఉద్యమాన్ని సాధించి లక్ష్యాన్ని ఛేదించడమే కాకుండా వచ్చిన తెలంగాణా రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను అందించి భారత దేశంలో నే నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ పేరు గడించారన్నారు.


ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణమ్మ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విజయోత్సవ ర్యాలీలపై ఈసీ నిషేధం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:: దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల విజయోత్సవ ర్యాలీలపై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. ఈ మేరకు మంగళవారం ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల కేంద్ర పాలిత ప్రాంతం సహా తమిళనాడు, కేరళ, అసోంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తికాగా.. పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్నాయి. అలాగే పలు రాష్ట్రాల్లోనూ పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. మే 2న తేదీన ఎన్నికల ఫలితాలను ఈసీ ప్రకటించనుంది.ప్రస్తుతం దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో విజయోత్సవ ర్యాలీలపై ఆంక్షలు విధించింది. ఇప్పటికే ఎన్నికల్లో కొవిడ్ నిబంధనల అమలు విషయంలో మద్రాస్ హైకోర్టు ఎన్నికల కమిషన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. కొవిడ్ కేసులు కొనసాగుతున్నప్పటికీ ర్యాలీలు, రోడ్‌షోల్లో ఆంక్షల అమలులో పూర్తిగా విఫలమైందని, ‘కరోనా సెకండ్ వేవ్‌కు ఏకైక కారణం ఈసీ అని, ఇందుకు అధికారులపై హత్య కేసు నమోదు చేయాలని’ న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.

కనీసం కొవిడ్ నిబంధనలు కచ్చితంగా పాటించేలా ఎన్నికల సంఘం సరైన ప్రణాళికలు అమలు చేయకపోతే మే 2వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిలిపివేస్తామని హెచ్చరించింది. ఈ మేరకు ఓట్ల లెక్కింపునకు ముందు కొవిడ్ ప్రోటోకాల్స్ ఎలా అమలు చేస్తోరా బ్లూప్రింట్ సిద్ధం చేయాలని ఆదేశించింది. ఈ క్రమంలో ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు సంబంధిత రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం పొందేందుకు విజేతతో పాటు మరో ఇద్దరికి అవకాశం కల్పించింది. కరోనా వ్యాప్తి కట్టడిలో భాగంగా అన్ని రాజకీయ పార్టీలు, నేతలు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించింది.

# అనారోగ్యంతో మాజీ ఎంపీ మృతి.. కర్ణాటక సీఎం సంతాపం




బెళగావి, ఏప్రిల్ 27:: కర్ణాటక రాష్ట్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ఎంపీ శన్ముఖప్ప బసప్ప సిద్నల్ (85) అనారోగ్యంతో కన్నుమూశారు. మంగళవారం ఉదయం బెళగావిలోని తన నివాసంలోనే ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సిద్నల్‌కు భార్య, ఇద్దరు కొడుకులు, కూతురు, మనుమలు, మనుమరాండ్లు ఉన్నారు.

ఎస్‌బీ సిద్నల్ 1980 నుంచి 1991 వరకు బెళగావి నుంచి మొత్తం నాలుగుసార్లు ఎంపీగా పనిచేశారు. కాగా, సిద్నల్ మృతికి కర్ణాటక ముఖ్యమంత్రి బీఎస్ యెడియూరప్ప సంతాపం తెలియజేశారు. సిద్నల్ జీవితాంతం నీతి, నిజాయితీలతో బతికిన రాజకీయ నాయకుడని ఆయన కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎమ్మెస్సార్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంఇన్చార్జ్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెన్నెని సత్యనారాయణ రావు అనారోగ్యంతో మరణించడం అత్యంత బాధాకరమని అని ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని , ఎమ్మెస్సార్? మరణం పట్ల కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. వేములవాడ లో విలేఖరులతో మాట్లాడుతూ సత్య నారాయణ రావు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా జాతీయస్థాయిలో తమ సేవలు అందించారని,అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి అత్యంత సన్నిహితులుగా ఉన్నారని అంతే కాకుండా పీసీసీ అధ్యక్షులుగా’ ఎంపీగా ‘శాసనసభ్యులుగా, మంత్రిగా ఆర్టీసీ చైర్మన్ గా, ఉమ్మడి రాష్ట్రంలో అనేక పదవులు నిర్వహించి మచ్చలేని నాయకులుగా ముక్కుసూటి మనిషిగా నిలిచారని, పార్టీలో క్రమశిక్షణ కలిగిన గొప్ప నాయకుడని కొనియాడారు .ఎమ్మెస్సార్ దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నేను శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా పని చేసినప్పుడు అభివృద్ధిలో వారు ఎంతగానో సహకారం అందించారు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు.ఎమ్మెస్సార్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ఆది శ్రీనివాస్ తమ సందేశంలో సంతాపం తెలియజేశారు . వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలగాలని మరియు ఎమ్మెస్సార్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని అన్నారు

# విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి



రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 27: (నేటినిజం ప్రతినిధి):వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం కి చెందిన ఎండి హైమద్ కు నందీ కమాన్ వద్ద మాదీనా చికెన్ సెంటర్ కలదు రోజు మాదిరి గానే హైమద్ కుమారుడు సమ్రాన్ (26) వెళ్లి చికెన్ సెంటర్ ని తెరిచి ఏయిర్ కూలర్ పెట్టినాడు అట్టి కూలర్ ప్లగ్ ఇనుప టెల కు అనుకోని వుంది కాబట్టి అట్టి ఇనుప టెలను సమ్రాన్ పట్టుకోవటం వల్ల అతనికి విద్యుత్ ప్రసారం జరిగి అక్కడికక్కడే మృతి చెందినాడు అని హైమద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు.

# కొవిడ్–19 అలర్ట్ : మరో రెండ్రోజుల్లో అందుబాటులోకి విరాఫిన్

లక్నో : కొవిడ్–19 చికిత్సలో దీటుగా పనిచేస్తుందని చెబుతున్న విరాఫిన్ డ్రగ్ మరో రెండు మూడు రోజుల్లో ఉత్తర్ ప్రదేశ్ లో అందుబాటులోకి రానుంది. లక్నో, వారణాసి, ప్రయాగరాజ్ జిల్లాల్లో ఒక్కో దవాఖానకు ఈ మందు రోగులకు అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా కరోనా వైరస్ కేసులు ప్రబలుతున్న క్రమంలో సమర్థవంతంగా పనిచేసే ప్రత్యామ్నాయ చికిత్సల కోసం భారత శాస్త్రవేత్తలు అహరహం శ్రమిస్తున్నారని యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ చెప్పారు. కొవిడ్ తో మరణించిన వారికి నిబంధనల ప్రకారం వారి మతాచారాలకు అనుగుణంగా అంత్యక్రియలు జరిగేలా చూడాలని అధికారులను సీఎం ఆదేశించారు. మహమ్మారితో బాధపడుతూ మరణాలు చోటుచేసుకోవడం బాధాకరమని, ప్రతి ఒక్క మరణం రాష్ట్రానికి తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.